teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 141 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 14 నవంబర్ 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.


## నేడే జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఓట్ల లెక్కింపు

కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో కౌంటింగ్

ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం..

10 రౌండ్లలో పూర్తి

ముందుగా బ్యాలెట్, తర్వాత ఈవీఎంల లెక్కింపు




05

కలకత్తాలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేపై

# హైకోర్టు వేటు

## తెలంగాణ ఫిరాయింపులపై ఎఫెక్ట్..?



- తెలంగాణ రాజకీయాల్లో కలకత్తా తీర్పు హాట్‌టాపిక్
- ముకుల్ రాయ్‌కు కలకత్తా హైకోర్టు బిగ్ షాక్
- పార్టీ ఫిరాయింపు కింద ఎమ్మెల్యే పదవి రద్దు
- స్పీకర్ పిటిషన్ కొట్టివేత.. హైకోర్టుకులో బీజేపీ విజయం
- తెలంగాణలో ఫిరాయింపుల పిటిషన్లపై ఈ నెల 17న విచారణ
- తెలంగాణ కేసులో కోర్టు నిర్ణయంపై ఉత్కంఠ

02



కృషి एवं किसान कल्याण मंत्रालय
MINISTRY OF AGRICULTURE AND FARMERS WELFARE

## నకిలీ విత్తనాలకు

# అడ్డుకట్ట

## రైతుల హక్కులు, పారదర్శకత లక్ష్యంగా కొత్త విత్తన బిల్లు

- విత్తన బిల్లు 2025 ముసాయిదా సిద్ధం
- పాత చట్టాల స్థానంలో కొత్త బిల్లు
- 1966 చట్టం, 1983 ఉత్తర్వు రద్దు
- రైతులకు అధిక నాణ్యత గల విత్తనాలు
- ప్రజాభిప్రాయం కోరిన కేంద్రం
- డిసెంబర్ 11 వరకు వ్యాఖ్యలు, సూచనలకు అవకాశం

02



ప్రస్తుత వ్యవసాయ మరియు నియంత్రణ అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం ముసాయిదా విత్తన బిల్లు, 2025ను సిద్ధం చేసింది. ప్రతిపాదిత చట్టం ప్రస్తుత విత్తనాల చట్టం, 1966 మరియు విత్తనాల (నియంత్రణ) ఉత్తర్వు, 1983 స్థానంలో ఉంటుందని వ్యవసాయం మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది.



ప్రపంచ పెట్టుబడిదారులకు

## హైదరాబాద్ ఉత్తమం

పరిశ్రమలకు అనువైన వాతావరణం


హైదరాబాద్ సొంతం

గత 35 ఏళ్ల చరిత్రను వివరించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్‌లో రోడ్లకు కంపెనీల పేర్లు

గూగుల్, మెటా, టీసీఎస్ వంటి పేర్లను పెట్టాలని యోచన

.. వివరాలు 2లో



## ప్రజారోగ్యంపై ప్రభుత్వ చర్యలేమిటి..?

- కేంద్రాన్ని ప్రశ్నించిన సుప్రీం
- ఢిల్లీ కాలుష్యంపై సుప్రీంకోర్టు సీరియస్
- రాజధాని పరిస్థితి విషమంపై అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్య
- పంజాబ్, హరియాణాకు వ్యర్థాలపై రిపోర్ట్ దాఖలుకు ఆదేశాలు

02



కొండగట్టు ఆర్జిత సేవల రుసుముపై

## బండి సంజయ్ ఫైర్

- అడ్డగోలుగా ధరలు పెంచడం ఏంటి..?
- ప్రభుత్వంపై కేంద్రమంత్రి ఆగ్రహం
- తక్షణమే పెంచిన రుసుమును తగ్గించాలి
- బండి సంజయ్ డిమాండ్


హైదరాబాద్, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): కొండగట్టు దేవస్థానంలో ఆర్జిత సేవల రుసుమును భారీ పెంచడం పట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన గురువారం ఓ ప్రకటనను

మిగతా 2 లో

# పెన్షనర్లకు

## డీఏ ఉపసంహరణ

# వార్త ఫేక్


No Change in Post-Retirement Benefits for Retired Govt Employees

FAKE

- సోషల్ మీడియాలో ప్రచారాన్ని తోసిపుచ్చిన ప్రభుత్వం
- ప్రభుత్వం అలాంటి మార్పులను ప్రకటించలేదు
- పీఐబీ ఫ్యాక్ట్ చెక్ యూనిట్

న్యూ ఢిల్లీ, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): ఆర్థిక చట్టం 2025 ప్రకారం పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు డీఏ పెంపుదల, వేతన కమిషన్ సవరణలు వంటి పదవీ విరమణ తర్వాత ప్రయోజనాలను కేంద్రం ఉపసంహరించుకుందని సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న ఒక

మిగతా 2 లో

## మహాలక్ష్మి పథకంతో లాభాల బాటలో ఆర్టీసీ

టికెట్ యేతర ఆదాయంపై దృష్టి పెట్టండి

ప్రకటనల ద్వారా అదనపు ఆదాయం పెంచాలి

బస్సులు, బస్ స్టేషన్లలో యాడ్స్‌కు సూచన

ఆర్టీసీ సిబ్బందికి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశం

ప్రయాణికులకు అనుగుణంగా బస్సులు పెంచేందుకు ప్లాన్

02





టెన్త్ విద్యార్థులకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

## గుడ్‌న్యూస్

పరీక్ష ఫీజులు తానే చెల్లిస్తానని కలెక్టర్‌కు కిషన్ రెడ్డి లేఖ

పార్లమెంట్ పరిధి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సాయం

.. వివరాలు 2లో

## ఓల్డ్ సిటీ ముస్లింలు కోటీశ్వరులయ్యారు


హైదరాబాద్ బిర్యానీని పేరు తెచ్చిన ఘనత మాది

సమస్యాత్మక ప్రాంతం పక్కనే ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు వాఖ్యలు

.. వివరాలు 2లో

## ఈఎల్ఎఫ్ రాడార్ కేసులో అదనపు కౌంటర్‌కు ఆదేశం



- కేంద్ర, రాష్ట్రాలకు సమయమిచ్చిన హైకోర్టు
- వికారాబాద్ రాడార్ ప్రాజెక్ట్‌పై హైకోర్టులో విచారణ
- జీవవైవిధ్యం, ఔషధ మొక్కలకు నష్టం
- కోర్టు దృష్టికి తెచ్చిన పిటిషనర్లు

02




## తెలంగాణలో టెట్ నోటిఫికేషన్ విడుదల

నవంబర్ 15 నుంచి 29 వరకు దరఖాస్తులు

జనవరి 3 నుంచి జనవరి 31 వరకు నిర్వహణ

ఉద్యోగంలో కొనసాగాలంటే టెట్ తప్పనిసరి

సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ప్రాధాన్యత

తెలంగాణ బ్యూరో, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో టెట్ నోటిఫికేషన్ విడుదలైంది. ఈనెల 15వ తేదీ నుంచి 29వ తేదీ వరకు దరఖాస్తులు

మిగతా 2 లో

కొండా సురేఖ Vs నాగార్జున

## వివాదానికి ఎండ్‌కార్డ్

- నాగార్జునపై కేసును వెనక్కి తీసుకున్న మంత్రి కొండా సురేఖ
- నాగార్జున నిర్ణయాన్ని ఆమోదించిన నాంపల్లి కోర్టు
- విడాకుల వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పిన కొండా సురేఖ

04








## హైదరాబాద్ చెత్త నిర్వహణలో నిర్లక్ష్యం

- జీహెచ్ఎంసీకి ఎన్జీటీ భారీ జరిమానా
- బల్దియాకు రూ. లక్ష ఫైన్ విధించిన నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్
- జీహెచ్ఎంసీకి సవాలుగా మారిన ఎన్జీటీ తీర్పు

హైదరాబాద్, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌లో చెత్త నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు జాతీయ హరిత ట్రైబ్యునల్ జీహెచ్ఎంసీకి పెద్ద షాక్

మిగతా 2 లో

# నకిలీ విత్తనాలకు అడ్డుకట్ట



న్యూ ఢిల్లీ, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): ప్రస్తుత వ్యవసాయ మరియు నియంత్రణ అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం ముసాయిదా విత్తన బిల్లు, 2025ను సిద్ధం చేసింది. ప్రతిపాదిత చట్టం ప్రస్తుత విత్తనాల చట్టం, 1966 మరియు విత్తనాల (నియంత్రణ) ఉత్తర్వు, 1983 స్థానంలో ఉంటుందని వ్యవసాయం మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. కొత్త బిల్లు రైతుల హక్కులను కాపాడటానికి, విత్తన సరఫరా గొలుసులలో పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని నిర్ధారించడానికి ప్రయత్నిస్తుందని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ బిల్లు విత్తనాల నాణ్యతను నియంత్రిస్తుందని, రైతులకు సరసమైన ధరలకు అధిక నాణ్యత గల విత్తనాలు లభించేలా చూస్తుందని, నకిలీ మరియు నాణ్యత లేని విత్తనాల అమ్మకాలను అరికట్టగలదని, రైతులను నష్టాల నుండి కాపాడుతుందని మరియు ఇతర ప్రయోజనాలను అందిస్తుందని కూడా పేర్కొంది. ముసాయిదా బిల్లు మరియు దాని నిబంధనలపై వాటాదారులు మరియు ప్రజలు తమ వ్యాఖ్యలు మరియు సూచనలను వారి అధికారిక వెబ్‌సైట్‌లో వచ్చే నెల (డిసెంబర్) 11 వరకు సమర్పించవచ్చని మంత్రిత్వ శాఖ తెలియజేసింది.

## ఈఎల్ఎఫ్ రాడార్ కేసులో అదనపు కౌంటర్‌కు ఆదేశం

హైదరాబాద్, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): వికారాబాద్ జిల్లా దామగుండంలో ఈఎల్ఎఫ్ రాడార్ స్టేషన్ విషయంలో పూర్తి వివరాలతో అదనపు కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. దామగుండం అటవీ ప్రాంతంలో ఈఎల్ఎఫ్ రాడార్ ప్రాజెక్టుపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ దామగుండం అటవీ పరిరక్షణ జేఏసీ హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేసింది. ఈ వ్యాజ్యంపై గురువారం హైకోర్టు విచారించింది. ఈఎల్ఎఫ్ రాడార్ తో జీవవైవిధ్యం, ఔషధ మొక్కలు దెబ్బతింటాయని పిటిషనర్లు విచారణ సందర్భంగా కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దాఖలు చేసిన కౌంటర్ లో పూర్తి వివరాలు లేవని పిటిషనర్లు వాదించారు. వాదనలు విన్న న్యాయస్థానం అదనపు కౌంటర్ దాఖలుకు సమయమిస్తూ విచారణను వాయిదా వేసింది.

## మహాలక్ష్మి పథకంతో లాభాల బాటలో ఆర్టీసీ



హైదరాబాద్, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): మహాలక్ష్మీ పథకం వచ్చిన తర్వాత సంక్షోభంలో ఉన్న ఆర్టీసీ క్రమక్రమంగా లాభాల బాటలోకి వస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి నెల వారిగా వస్తున్న మహాలక్ష్మి టికెట్ ఆదాయమే కాకుండా అదనపు ఆదాయంపై దృష్టి సాధించాలని సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ సిబ్బందికి సూచించారు. తాజాగా ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఆర్టీసీ లో ఇప్పటి వరకు మహిళలు 237 కోట్ల జీరో టికెట్ ఉపయోగించుకున్నారని తెలిపారు. 7980 కోట్ల రూపాయలు ఆర్టీసీ కి ప్రభుత్వం చెల్లించిందని వెల్లడించారు. టికెట్ ఆదాయంతో పాటు టికెట్ యేతర ఆదాయంపై దృష్టి సారించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఆర్టీసీ బస్సులు, బస్ స్టేషన్ లలో %డ% టీమ్ మిషన్ ల ద్వారా వచ్చే టికెట్ పై అడ్వర్టైజ్మెంట్స్ ద్వారా ఆదాయాన్ని మరింత పెంచాలని సూచించారు. ప్రస్తుతం నష్టాల్లో కొనసాగుతున్న తాండూరు, వికారాబాద్, బీహెచ్ఈఎల్, మియాపూర్, కుషాయిగూడ, దిల్‌సుఖ్‌నగర్, హకీంపేట్, రాణిగంజ్, మిథానితో పలు డిపోలు నష్టాల బారిన పడటానికి కారణాలు, స్థానిక పరిస్థితులు ఆయా డిపోలు లాభాల బాట పట్టడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం చేయడానికి ప్రత్యేక కమిటీ వేయాలని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి నీ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ప్రయాణికులకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచుకునేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలో ఇప్పటికే 500 వరకు ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయి. పీఎం ఈ -డ్రైవ్ కింద హైదరాబాద్ కి కేటాయించిన 2 వేల బస్సులు విడతల వారిగా రానుండడంతో అందుకు సంబంధించిన ఛార్జింగ్ స్టేషన్లు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.

## ప్రపంచ పెట్టుబడిదారులకు హైదరాబాద్ ఉత్తమం



తెలంగాణ బ్యూరో, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, పరిశ్రమలకు అనువైన వాతావరణం, భద్రతకు ఎటువంటి ఢోకా లేకుండా భౌగోళికంగా కేంద్ర స్థానంలో ఉన్న హైదరాబాద్ ప్రపంచవ్యాప్త పెట్టుబడిదారులకు ఉత్తమ గమ్యస్థానమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్రాలు- భారతదేశం వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రి ప్రసంగించారు. తెలంగాణలో గత 35 ఏళ్లుగా కాంగ్రెస్‌తో పాటు అనేక పార్టీలు ప్రభుత్వాలకు సారథ్యం వహించినా పెట్టుబడులకు, పెట్టుబడిదారులకు అందరూ మద్దతుగా నిలిచారని ముఖ్యమంత్రి వివరించారు. భారతదేశంలో పెట్టుబడులకు హైదరాబాద్ ముఖ ద్వారమని సీఎం తెలిపారు. జీసీసీలకు గృమస్థానంగా ఉన్న హైదరాబాద్‌లో పెట్టుబడులకు ముందుకు రావాలని సీఎం పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. గత 23 నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ భారత దేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే లండన్, టోక్యో, దుబాయి, సియోల్ రివర్‌ఫ్రంట్‌ల మాదిరే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని సీఎం అన్నారు. డ్రై పోర్ట్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, %ూ==-===% మధ్య మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ వంటి కీలక ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల పురోగతిని వివరించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చైనా ం1 మోడల్‌కు గ్లోబల్ సమాధానం తెలంగాణ అవుతుంది అని అన్నారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి ఐవీ లీగ్ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తే తక్కువ ఖర్చు, సులభమైన వీసా విధానాలతో దక్షిణాది దేశాల (గ్లోబల్ సౌత్) విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రపంచ స్థాయి విద్యా సంస్థలను ఆహ్వానించారు. భారతదేశంలో రోడ్లకు ఎక్కువగా నేతల పేర్లు ఉంటాయని హైదరాబాదులో ఆ ట్రెండ్ ను మార్చాలని తాము అనుకుంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ముఖ్యమైన రోడ్లకు గూగుల్, మెటా, టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి కంపెనీ పేర్లను పెడతామని సీఎం అన్నారు. సదస్సు ప్రారంభంలో తెలంగాణరైజింగ్ 2047 విజన్ ను ప్రదర్శించారు.

## కలకత్తాలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేపై హైకోర్టు వేటు



తెలంగాణ బ్యూరో, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): పశ్చిమ బెంగాల్‌లో సీనియర్ రాజకీయ నాయకుడు, ఎమ్మెల్యే ముకుల్ రాయ్‌కు కలకత్తా హైకోర్టు బిగ్ షాక్ ఇచ్చింది. పార్టీ ఫిరాయించినందుకు గాను ఆయనపై అనర్హత వేటు వేస్తూ డివిజన్ బెంచ్ సంచలన తీర్పునిచ్చింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ముకుల్ రాయ్ బీజేపీ తరఫున కృష్ణానగర్ నార్త్ నియోజకవర్గం నుంచి గెలుపొందారు. అయితే, రాష్ట్రంలో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధికారంలోకి వచ్చిన తర్వాత, ఆయన 2021లోనే బీజేపీని వీడి తిరిగి టీఎంసీలో చేరారు. ఈ నేపథ్యంలో, పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద ఆయన ఎమ్మెల్యే పదవిని రద్దు చేయాలని బీజేపీ 2022లో అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు చేసింది. స్పీకర్ ఈ పిటిషన్‌ను కొట్టివేయడంతో, బీజేపీ హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ దేబాంగ్స్ బసక్, జస్టిస్ ఎండీ షబ్బర్ రషీదిలతో కూడిన ధర్మాసనం, రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ (పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం) ప్రకారం ముకుల్ రాయ్‌పై అనర్హత వేటు వేస్తూ తీర్పునిచ్చింది.

**తెలంగాణ రాజకీయాలపై ప్రభావం: ఉత్కంఠగా ఫిరాయింపుల పిటిషన్లు**

పశ్చిమ బెంగాల్‌లో ముకుల్ రాయ్ అనర్హత వ్యవహారం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున గెలిచి కాంగ్రెస్లో చేరిన పది మంది ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు ప్రస్తుతం కీలక దశలో ఉంది.

**తెలంగాణలో తాజా పరిస్థితి:**

తెలంగాణలో ఫిరాయింపుల వ్యవహారంపై అసెంబ్లీ స్పీకర్ విచారణ చేపట్టినప్పటికీ, సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన మూడు నెలల గడువు ముగిసినా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఇది కోర్టు ఆదేశాలను ధిక్కరించడమేనని ఆరోపిస్తూ బీఆర్ఎస్ మరోసారి మూడు రోజుల క్రితం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. బీఆర్ఎస్ దాఖలు చేసిన తాజా పిటిషన్‌పై వచ్చే సోమవారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టనుంది.

ముకుల్ రాయ్ విషయంలో కలకత్తా హైకోర్టు ఇచ్చిన అనర్హత తీర్పు నేపథ్యంలో, తెలంగాణ ఎమ్మెల్యేల ఫిరాయింపుల పిటిషన్లపై సుప్రీంకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకోబోతోందనేది రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ రేపుతోంది.

## ప్రజారోగ్యంపై ప్రభుత్వ చర్యలేమిటి..?



న్యూ ఢిల్లీ, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ రాజధానిలో పెరుగుతున్న వాయు కాలుష్యంపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఢిల్లీ పరిస్థితి విషమంగా ఉందని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో తెలియజేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గట్టిగా ప్రశ్నించింది.

**మాస్కులతో సరిపోదు:**

కాలుష్య తీవ్రత దృష్ట్యా, ఢిల్లీలో నివసించే వారికి కేవలం మాస్కులు ఎంతమాత్రం సరిపోవని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ స్థాయి కాలుష్యం వల్ల ప్రజారోగ్యానికి తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ పరిస్థితుల నేపథ్యంలో, అత్యవసరం లేని పక్షంలో వర్చువల్‌గా విచారణలకు హాజరు కావాలని సుప్రీంకోర్టు న్యాయవాదులకు సూచించింది.

**వ్యర్థాల దహనంపై నివేదిక ఇవ్వండి:**

కాలుష్యం పెరగడానికి ప్రధాన కారణాలలో ఒకటైన పంట వ్యర్థాలను తగలబెట్టడాన్ని (స్టబుల్ బర్నింగ్) అరికట్టేందుకు తీసుకున్న చర్యలపై పూర్తి స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేయాలని పంజాబ్, హరియాణా రాష్ట్రాల ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ సమస్య పరిష్కారం కోసం తక్షణమే పటిష్ట చర్యలు తీసుకోవాలని న్యాయస్థానం స్పష్టం చేసింది.

## టెన్త్ విద్యార్థులకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గుడ్‌న్యూస్

హైదరాబాద్, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ కలెక్టర్ హరిచందనకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ క్లాస్ విద్యార్థులు అందరి పరీక్ష ఫీజులు తానే చెల్లిస్తానని లేఖలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా టెన్త్ క్లాస్ విద్యార్థుల వివరాలు ఇవ్వాలని కోరారు. కాగా, ఇటీవలే బండి సంజయ్ కూడా టెన్త్ క్లాస్ విద్యార్థులకు గుడ్ న్యూస్ చెప్పిన విషయం తెలిసిందే. తన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న టెన్త్ విద్యార్థులకు శుభవార్త చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న నిరుపేద విద్యార్థులందరికీ టెన్త్ పరీక్ష ఫీజును తానే భరించడానికి ముందుకు వచ్చారు. తనకు వచ్చే వ్యక్తిగత వేతనం నుంచే వీరికి పరీక్ష ఫీజులు చెల్లించాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు నిధులు విడుదల చేసేందుకు వీలుగా ఆయా జిల్లాల కలెక్టర్లకు ఆయన లేఖలు కూడా రాసి పంపించారు.

## కొండగట్టు ఆర్జిత సేవల రుసుముపై బండి సంజయ్ ఫైర్

మొదటి పేజీ తరువాయి


విడుదల చేశారు. కొండగట్టు ఆలయంలో కనీస సౌకర్యాలు లేక భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మొదట మౌలిక వసతుల కల్పన మీద ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. ఆలయ అభివృద్ధిని విస్మరించడమే కాకుండా ఆర్జిత సేవా రుసుము పేరుతో అడ్డగోలుగా ధరలు పెంచడమేంటని ప్రశ్నించారు. అనంతరం ఆయన దేవాదాయ శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఆర్జిత సేవా రుసుము పెంపుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. భక్తులు ఇబ్బందుకులను పట్టించుకోరా అని ప్రశ్నించారు. తక్షణమే పెంచిన ఆర్జిత సేవా రుసుమును తగ్గించాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

## పెన్షనర్లకు 'డీఏ ఉపసంహరణ' వార్త ఫేక్

మొదటి పేజీ తరువాయి

సందేశాన్ని ప్రభుత్వం తోసిపుచ్చింది. ఈ వాదన నకిలీదని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో యొక్క ఫ్యాక్ట్ చెక్ యూనిట్ తెలియజేసింది. పదవీ విరమణ చేసిన ఉద్యోగుల కోసం ప్రభుత్వం అలాంటి మార్పులను ప్రకటించలేదని కూడా పేర్కొంది. ప్రజలు ఇలాంటి వార్తలకు మోసపోవద్దని, వాటిని నమ్మి, పంచుకునే ముందు సమాచారాన్ని ధృవీకరించుకోవాలని ప్రభుత్వం కోరింది.

## తెలంగాణలో టెట్ నోటిఫికేషన్ విడుదల



మొదటి పేజీ తరువాయి

స్వీకరించనున్నట్లు విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. వచ్చే ఏడాది జనవరి 3వ తేదీ నుంచి జనవరి 31వ తేదీ వరకు టెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కాగా, 2025 సంవత్సరానికి సంబంధించి తొలి విడత టెట్ నోటిఫికేషన్ ఈ ఏడాది జూన్‌లో జారీ చేశారు. ఇప్పటికే పరీక్షలు పూర్తి చేయగా జులై 22న ఫలితాలు కూడా వెల్లడించారు. తాజాగా రెండో విడత నోటిఫికేషన్ గురువారం విడుదల చేశారు. మరోవైపు ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు కూడా టెట్‌లో అర్హత సాధించాలని సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా వారంతా తమ ఉద్యోగాల్లో కొనసాగాలంటే టెట్ పాస్ కావాల్సి ఉంది.

# టిఎన్జీవోస్ యూనియన్ భవనాల శంకుస్థాపన మంత్రి సీతక్క



ములుగు జిల్లా, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లాలో గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ మరియు టిఎన్జీవోస్ యూనియన్ భవనాల శంకుస్థాపన దనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా భూమి పూజ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి అధ్యక్షత అసోసియేషన్ మలుగు జిల్లా అధ్యక్షులు ఎం సంపత్ రావు వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, టీజీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఉద్యోగుల యొక్క సంక్షేమం కోసం మా ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని తెలియజేశారు. ఉద్యోగుల సంక్షేమం కోసం మరి కొన్ని కార్యక్రమాలు చేపట్టి వారికి ఏజెన్సీ ప్రాంతాలలో కూడా ఏలాంటి ఇబ్బంది లేకుండా ఉద్యోగం చేసుకునే విధంగా సదుపాయాలు కల్పిస్తామని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టీజీవో టీఎన్జీవో భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయుటకు వసతులు సమకూరుస్తామనీ ఉద్యోగుల సంక్షేమానికి కృషి వేస్తామని తెలియజేశారు. టీజీవోస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమ భవన నిర్మాణానికి, గృహ నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని మంత్రి సీతక్కని కోరడం జరిగింది. భవన నిర్మాణాలకు అనుమతించిన జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రెటరీ ఏ సత్యనారాయణ, ఉపాధ్యక్షులు జగన్మోహన్రావు, టీఎన్జీవో ములుగు జిల్లా అధ్యక్షులు పోలురాజు సెక్రటరీ చైతన్య డిజిఓ యూనియన్ సెక్రెటరీ కందుల జీవన్ కుమార్, సంఘ నాయకులు దీప, కోల రాజేష్ గౌడ్ ఆసనాల శ్రీనివాస్ రాజ్ కుమార్ కిరణ్ కుమార్ శిరీష, కొమురయ్య, రఫిక్, ప్రవీణ్, రాజు, ప్రకాష్ రెడ్డి యశ్వంత్ సంఘ నాయకులు అధికారులు నాన్ గెజిటెడ్ ఉద్యోగులు ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సాదా బైనామా పరిష్కారంలో ప్రగతి రాకుంటే చార్జెస్ ఫ్రేమ్ చేస్తాం

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): భూ భారతి, రెవెన్యూ సదస్సులు, సాదా బైనామా దరఖాస్తులు పరిష్కారంలో ప్రగతి రాకుంటే చార్జెస్ ఫ్రేమ్ చేస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తహసీల్దార్లను హెచ్చరించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో భూ భారతి, రెవెన్యూ సదస్సులు, సాదా బైనామా దరఖాస్తులు పరిష్కారంపై అన్ని మండలాల తహసిల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం వరకు రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించి పోర్టల్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. లక్ష్యాన్ని పూర్తి చేయని తహసిల్దారులకు చార్జెస్ ఫ్రేమ్ చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించి ఆరు నెలలు గడిచినా దరఖాస్తుల పరిష్కారంలో ఆశించిన స్థాయిలో ప్రగతి కనబడకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తప్పవని, అవసరమైతే చార్జీలు ఫ్రేమ్ చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను శనివారం నాటికి పూర్తిచేయాలని, రేయింబవళ్లు పనిచేసి పూర్తి చేయాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. దరఖాస్తులు పరిష్కారంపై ప్రభుత్వం చాలా ఫోకస్ చేస్తున్నదని, ప్రతి వారం సిసిఎల్ఏ సమీక్ష నిర్వహిస్తున్నారని జాప్యం చేయొద్దని ఆయన స్పష్టం చేశారు. ప్రతి సమావేశంలో పూర్తి చేస్తామని చెపుతున్నారు కానీ ఇంకా పెండింగ్ ఉన్నాయని కారణాలు చెప్పొద్దని అన్నారు. దరఖాస్తు తిరస్కరించిన సందర్భంగా కారణాలను పోర్టల్ లో అప్ లోడ్ చేయాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ రవి, అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్లతో అదనపు కలెక్టర్ సమావేశం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అధ్యక్షతన గురువారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని రైస్ మిల్లర్లతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం ధాన్యం కొనుగోలు కార్యక్రమం సజావుగా సాగేందుకు మిల్లర్లు తక్షణమే బ్యాంకు హామీలు సమర్పించాలని సూచించారు. ధాన్యం రవాణా, ఎండబెట్టడం, తూకం ప్రక్రియల్లో ఎటువంటి ఆటంకం రాకుండా మిల్ పాయింట్ల వద్ద తగిన కార్మికులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ధాన్యాన్ని మిల్లర్లు సమయానికి అన్‌లోడింగ్ చేసి కొనుగోలు కార్యకలాపాలు వేగవంతం చేయాలని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనిచేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. సమావేశంలో సివిల్ సప్లైస్ అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, జిల్లా మిల్లర్స్ పాల్గొన్నారు.

# అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

## ప్రజా సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వం

## రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)



ములుగు జిల్లా, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): ప్రజా సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడమే ధ్యేయంగా రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, అభివృద్ధి కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించనున్న ముస్లిం కమ్యూనిటీ హాల్, 50 లక్షల రూపాయలతో ఏర్పాటు చేయనున్న సైన్స్, కంప్యూటర్ ల్యాబ్ లకు, 15 లక్షల రూపాయలతో నిర్మించనున్న తెలంగాణ గెజిటెడ్ భవనానికి, 10 లక్షల రూపాయలతో నిర్వహించనున్న నాన్ గెజిటెడ్ భవనానికి, గట్టమ్మ వద్ద మూడు కోట్ల 62 లక్షల రూపాయలతో ఏర్పాటు చేయనున్న 33/11 తేదీ విద్యుత్ ఉపకేంద్రానికి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి శంకుస్థాపన చేయగా, 61 లక్షల రూపాయలు ఏర్పాటుచేసిన బండారిపల్లి జంక్షన్, సుందరీకరణ పనులకు, ఐ లవ్ యు ములుగు సింబల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలలో మంత్రి సీతక్క మాట్లాడుతూ తాను చేస్తున్న అభివృద్ధి పనులను చూసి మీ ఆడబిడ్డగా ఆదరించాలని కోరారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ నిధుల కొరత కారణంగా పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులు చేయలేకపోయానని ఆవేదన వ్యక్తం చేస్తూ, నేడు మంత్రిగా ప్రజా ప్రభుత్వంలో కొనసాగుతూ పూర్తి స్థాయిలో నిధులు కేటాయించి వివిధ పనులను చేపట్టడం జరుగుతున్నదని వివరించారు. ఇప్పటికే జిల్లాలో 50 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని, మరో 50 కోట్ల రూపాయలను మంజూరు చేయించి మిగిలిన రోడ్డు పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. అన్ని కులాల వారు వారి వారి దేవతలు నెలకొన్న ఆలయాలకు ప్రత్యేక నిధులను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే ములుగు మండలం జంగాలపల్లి క్రాస్ రోడ్డు వద్ద రామప్ప శిల్పాలతో కూడిన సింబల్ ను ఏర్పాటు చేయడంతో పాటు శివుడి లింగం ఏర్పాటు చేయడం జరుతుందని, ఇవి పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని, అదే తరహాలో ములుగులో ఐ లవ్ యు ములుగు పేరుతో సింబల్ చూడముచ్చటగా ఉందని కొనియాడారు. ఇలాంటి సింబల్ లను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందిన ములుగు జిల్లాలో అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ములుగు ప్రాంతానికి ఘట్టమ్మ గుట్ట తలమనికంగా ఉంటుందని మన ప్రాంతానికి వచ్చే శాసనసభ సభ్యులు పార్లమెంట్ సభ్యులు విశిష్ట అతిథులు భక్తులు ఉన్నత అధికారులు పర్యాటకులు మొదటగా గట్టమ్మ తల్లిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందని అదే విధంగా ఈ ప్రాంతంలోనే నూతనంగా సమీకృత కలెక్టరేట్ నిర్మాణం, మెడికల్ కాలేజ్, జిల్లా కోర్టు సముదాయం, గిరిజన సెంట్రల్ యూనివర్సిటీ నిర్మాణాలు జరుగుతుండటంతో ఈ ప్రాంతం ఒక సింబాలిక్ గా మారిందని పేర్కొన్నారు. ములుగు జిల్లాలో ఒక హబ్ గా మార్చడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ చైర్మన్ రవీందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ముంచాలనే ఆలోచన మానుకోవాలి

## మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవు

## శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణరావు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): దొడ్డిదారిన రైతులను ముంచాలనే ఆలోచన మానుకోవాలని, రైతును ముంచే పరిస్థితి చేస్తే కఠిన చర్యలు తప్పవని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా పౌర సరఫరాల శాఖ, సంస్థ ఆధ్వర్యంలో వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, డిఆర్డీఓ, రవాణా తదితర శాఖలతో వానాకాలం ఖరీఫ్ 2025-26 ధాన్యం కొనుగోలుపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొనుగోలు జరిగిన వెంటనే రైతులకు ట్రక్ షీట్ ఇవ్వాలని, ధాన్యం విక్రయయించిన తరువాత రైతుకు ఎలాంటి సంబంధం లేదని కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలదే బాధ్యతని తెలిపారు. తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ధాన్యం రవాణాలో ఇబ్బందులకు గురిచేస్తే లైసెన్సు లు రద్దు చేస్తామని తెలిపారు. పోలీస్, రవాణా అధికారులు లారీలు తనిఖీ చేయాలని ఆదేశించారు. లారీలు సకాలంలో రాక రైతులు ట్రాక్టర్లు ద్వారా రవాణా చేస్తున్నారని, ట్రాన్స్ పోర్టర్లు రైతులకు డబ్బులు ఇవ్వక ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైస్ మిల్లర్లు, ట్రాన్స్ పోర్టర్లు రైతులు పక్షాన ఉండాలని వ్యాపార దృష్టితో కాకుండా రైతుల పక్షాన ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఉండాలని తెలిపారు. అకాల వర్షాలు వస్తే ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎత్తు ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఏర్పాటు వల్ల వర్షాలు వస్తే ఇబ్బందులు వస్తున్నాయని తెలిపారు. కొనుగోలు చేసిన 48 గంటల్లో చెల్లింపు చేసేందుకు ట్యాబ్ ఎంట్రీలు సత్వరం పూర్తి చేయాలని ఆదేశించారు. గత సంవత్సరం ట్రాన్స్పోర్ట్ సమస్య వచ్చిందని ఈ సంవత్సరం అలాంటి సమస్య రాకుండా 5 మంది కాంట్రాక్టర్లతో పోలీస్, రవాణాశాఖ అధికారులు సమావేశం నిర్వహించాలని సూచించారు. రవాణాకు ఇబ్బంది పెడితే లైసెన్సు రద్దు చేయాలని ఆదేశించారు. టెండర్ సమయంలో ఎక్కువ వాహనాలు పెడుతున్నారని రవాణాకు వచ్చేసరికి తక్కువ వాహనాలు ఇస్తున్నారని తెలిపారు. మండల స్థాయిలో పోలీస్, వ్యవసాయ, రెవిన్యూ అధికారులు తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. వరి కోత యంత్రాలు 18 నుండి 26 ఆర్పిఎంతో వరి కోయడం వల్ల తాలు తక్కువ వచ్చే అవకాశం ఉందని వరికోత వాహనదారులకు మండల స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కొనుగోలు సక్రమంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులను వ్యవసాయ రెవిన్యూ పోలీస్ అధికారులు తనిఖీ చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు ఇన్చార్జిలు రవాణాలో ఎన్ని క్వింటాలు ధాన్యం పంపిస్తున్నాం అన్నది వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, పౌర సరఫరాల శాఖ అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, ఆర్టిఓ సంధాని, సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ అధికారి బాబూరావు, డిఆర్డీఓ బాల కృష్ణ, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, డిఎస్పీ సంపత్ రావు, సింగిల్ విండో చైర్మన్లు, కొనుగోలు కేంద్రాల సీఈఓలు, ఏపీఎంలు, డిపిఎంలు, రైస్ మిల్లర్లు సంగం అధ్యక్షులు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి

**కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల నిజమైన అభివృద్ధి**

**సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రేవూరి**



నడికూడ, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా నడికూడ మండలంలోని. చర్లపల్లి, పులిగిల్ల, రాయపర్తి, నర్సక్కపల్లి, చౌటుపర్తి, నడికూడ, ధర్మారం, కంఠాత్మకూర్ గ్రామాలలో 1కోటి43 లక్షలతో చేపట్టిన సిఆర్ఆర్ ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ఎస్సీ కాలనీలలో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులకు పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అంతకముందు వెంకటేశ్వర్లపల్లి గ్రామం నుండి నర్సింగాపూర్ గ్రామం వరకు ఎస్టి ఎస్డిఎఫ్ నిధులతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్ ను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల నిజమైన అభివృద్ధి మహర్దశను చేరుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, ముఖ్యంగా ఎస్సీ కాలనీలలో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరుతో దోచుకున్నారని, ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పరకాల డైరీని ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి, తదితర సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందజేస్తున్నామనితెలిపారు.అలాగే వెంకటేశ్వర్ల పల్లి, నార్లాపూర్, రాయపర్తి, చర్లపల్లి, నడికూడా గ్రామాలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని అన్నారు.

# ములుగు అంటేనే పర్యాటక ప్రాంతం

**అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి**

**ప్రజా సంక్షేమం, అభివృద్ధి రెండు కండ్ల లాంటివి**

**రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)**



వెంకటాపూర్, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, ములుగు పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్నదని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం వెంకటాపూర్ మండలం లోని పాలంపేట రామప్ప సరస్సు లో 13 కోట్ల రూపాయల నిధులతో చేపట్టిన ద్వీపం అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి లతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రామప్ప సరస్సు లో ద్వీపం అభివృద్ధి చేయటానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని అందులో భాగంగా శివుడి విగ్రహం ఏర్పాటు చేయడానికి, చెరువు మధ్యలో 20 ఎకరాల స్థలం ఉండగా ఏడు ఎకరాలలో టూరిజం శాఖ ద్వీపం నిర్మాణం చేపట్టడం జరుగుతుందని వివరించారు. రామప్ప సరస్సులో ఎంత నీరొచ్చినా ఎలాంటి ఇబ్బందులు కలవకుండా పనులు పూర్తి చేయడం జరుగుతుందని, సహజ సిద్ధమైన ఈ ప్రాంతంలో ఆధ్యాత్మికంగా యోగ, పూజలు, శివతాండ నృత్యాలు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఎనిమిది వందల సంవత్సరాల చరిత్ర కలిగిన రామప్పకు ఇప్పటికే యునిస్కో గుర్తింపు వచ్చిందని, ఆలయ సమీపంలో ఆడిటోరియం నిర్మాణం పూర్తి కావడమే కాకుండా ఆలయాల పునరుద్ధరణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయని తెలిపారు. ములుగు మండలం ఇంచర్ల గ్రామ సమీపంలో 35 కోట్ల రూపాయలతో హంపి థియేటర్ ను ఏర్పాటు చేసి హస్తకళల తయారీకి అవకాశం కల్పించడం జరుగుతుందని, 125 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా పాఠశాల భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని అన్నారు.

అదే ప్రాంతంలో విలేజ్ పార్క్ తో పాటు నూనె తయారు చేసే కంపెనీ ఏర్పాటు కాబోతున్నదని, గోవిందరావుపేట మండలం లక్నవరం సరస్సులో మరికొన్ని ఐలాండ్ లా నిర్మాణం ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. తాడువాయి మండలం మేడారంలోని సమ్మక్క సారలమ్మ గద్దెల పున నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, మంగపేట మండలం మల్లూరు లోని లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వివరించారు. బోగోత జలపాతం వద్ద పర్యాటకులపై నీరు పడే విధంగా వంతెనలను ఏర్పాటు చేయబోతున్నామని, బ్లాక్ బెర్రీ తిరిగి ప్రారంభించడం జరిగిందని అన్నారు. ములుగు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో సిసి రోడ్ల ఏర్పాటుతో పాటు లింకు రోడ్ల పనులను పూర్తి చేయడం జరిగిందని, ఆయా గ్రామాలలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచామని అన్నారు. వచ్చే డిసెంబర్ కాలానికి తాము అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తామని, ప్రజా సంక్షేమం, ప్రభుత్వ అభివృద్ధి తమకు రెండు కలలాంటిమని తెలిపారు. గత పది సంవత్సరాల కాలంలో ములుగు నియోజకవర్గ ఏలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, తాము అధికారంలోకి వచ్చిన అనంతరమే విద్య, వైద్యం, అభివృద్ధి, పర్యాటక ప్రాంతం అభివృద్ధి చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్రంలోనే ములుగు జిల్లాను అభివృద్ధిలో ముందు స్థానంలో నిలిచేలా కృషి చేస్తున్నామని, కాకతీయులు, సమ్మక్క సారక్క తిరిగిన ఈ ప్రాంతం ఎంతో చరిత్ర కలిగి ఉందని వివరించారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ముందుకు సాగుతున్నదని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను చురుకుగా కొనసాగించి భావితరాల వారికి అందిస్తామని, తాము చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని సీతక్క కోరారు. రామప్ప సరస్సులో మరో శివుని విగ్రహం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టూరిజం ఇంజనీరింగ్ డిఈ ధనరాజ్, ఏ ఈ విజయ్, తహసిల్దార్ గిరిబాబు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల ఆరోపణలకు ఖండించిన విద్యార్థి సంఘాలు

**విద్యార్థి సంఘ నాయకులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి**

**కేయూలో విద్యార్థి సంఘాల నిరసన**



హనుమకొండ కేయు, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): విద్యార్థి సంఘాలపై ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాల అసత్యపు ఆరోపణలు ఖండించాలని, విద్యార్థి సంఘ నాయకుల పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాలు,స్కాలర్స్ ఆధ్వర్యంలో కాకతీయ విశ్వ విద్యాలయంలోని ఎస్డిఎల్సి పూలే విగ్రహం ముందు నల్ల రిబ్బన్లతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ జాతీయ నాయకులు మహేష్, రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్ మరియు ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు, కేయూ స్కాలర్స్ నేతలు డి.తిరుపతి, కే.తిరుపతి, మధు, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏ.నాగరాజు, సూర్య కిరణ్, సాయి స్వరో జిల్లా జిల్లా అధ్యక్షుడు, డీ.ఎస్.ఏ జిల్లా కన్వీనర్ శివ, పి.ఎస్.ఎఫ్.ఐ వినయ్, బిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మనోహర్ చిరంజీవి మాట్లాడుతూ

పి.డి.ఎస్.యూ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుర్రం అజయ్ మర్రి మహేష్ లపై న బుధవారం ఉదయం మహాసభల ప్రచార నిమిత్తం స్మైలీ డి.జీ స్కూలుకు వెళ్ళిన విద్యార్థి నాయకులపై పాఠశాల చైర్మన్ శ్రీనివాస్ వర్మ అసభ్యకర పదజాలంతో దుర్భాషలాడుతూ దురుసుగా మాట్లాడుతూ ఎవడ్రా మీరు ఎందుకు వచ్చారు వెళ్ళండి లంజా కొడుకులారా అంటూనే ఎస్సీ, ఎస్టీ కులాల సంఘాల నాకొడుకులు వస్తున్నారు అంటూ వారి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడుతూ విద్యార్థి నాయకులపై భౌతిక దాడికి దిగాడు స్కూల్లో ఉన్న వినప రాడ్డుతో దాడి చేసి మర్రి మహేష్ ని అత్యంత తీవ్రంగా గాయపరిచాడు దాడిని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాలుగా తీవ్రంగా ఖండిస్తున్నాం, కులం పేరుతో దూషించి దాడి చేసిన స్మైలీ డీజీ స్కూల్ చైర్మన్ శ్రీనివాస్ వర్మపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం. స్మైలీ పాఠశాలకు ఒక బ్రాంచ్ కి మాత్రమే పరిమిషన్ ఉంటే రెండు బ్రాంచీలు ఓపెన్ చేసి అక్రమంగా దందాలకు పాల్పడుతున్నారు. నిజాయితీగా విద్యార్థుల హక్కుల కోసం 50 సంవత్సరాల నుండి పోరాడుతున్న విద్యార్థి సంఘంపై జిల్లా వ్యాప్తంగా బందుకు పిలుపు ఇవ్వడం సిగ్గుచేటు అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రాల్లో ప్రైవేటు విద్యాసంస్థలు కనీసం నియమ, నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ తల్లిదండ్రుల వద్ద నుండి లక్షల రూపాయలను ఫీజులను వసూలు చేస్తున్న ప్రభుత్వ విద్యాధికారులు ఎంఈఓ, డీఈవో, ఉన్నత అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించకుండా వారు ఇచ్చే కాసులకు అలవాటు పడి ప్రైవేట్ పాఠశాలలకు కొమ్ముకాస్తున్నారు. తక్షణమే జిల్లాలో ఉన్న పర్మిషన్ లేని పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఆ యాజమాన్యపై క్రిమినల్ కేసు నమోదు చేసి, విద్యార్థి సంఘం నాయకులపై అక్రమంగా పెట్టన తప్పుడు కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బోనగిరి మధు, కోశాధికారి రాణా ప్రతాప్, వంశి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

మహబూబాబాద్, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): గురువారం మహబూబాబాద్ జిల్లా సీరోలు మండలంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాటశాలను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాటశాలలోని స్టోర్ రూం, కంప్యుటర్ ల్యాబ్, వంటగది ని పరిశీలించి స్టాక్ రిజిష్టర్ లను తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారంగా మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు. కూరగాయలను పరిశుభ్రమైన ప్రదేశాల్లో ఉంచాలని సూచనలు చేశారు. టాయిలెట్లను శానిటేషన్ చేయించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, చుట్టూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. పాఠశాలలోని ప్రతీ విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించాలని, పాఠశాలలో విద్యార్థుల హాజరు, తరగతుల నిర్వహణ, వంటి అంశాలను పరిశీలించారు. విద్యార్థులతో ముఖాముఖి సంభాషణ జరిపి వారికి పాఠాలు చదివించి వారి బోధన స్థితిగతులను పరిశీలించారు. ఈ తనిఖీ లో అదనపు కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ పున్నం చందర్, ఎంపీడీవో గౌస్, ప్రిన్సిపాల్, ప్రదానోపాధ్యాయులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన చల్లా ధర్మారెడ్డి



పరకాల, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): పరకాల నియోజకవర్గంలో జరుగుతున్న పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులకు చల్లా కానుకను అందచేసి,శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి. వరంగల్ మున్సిపాలిటీ 15వ డివిజన్ పరిధిలోని మొగిలిచెర్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు బొట్టు సునీత శ్రీనివాస్ దంపతుల కుమార్తె గాయత్రి అఖిల్ ల వివాహ వేడుకలో పాల్గొన్నారు. వరంగల్ లోని అన్నపూర్ణ గార్డెన్స్ లో జరుగుతున్న దామెర మండలం ల్యాదేళ్ళ గ్రామ వాస్తవ్యులు బిఆర్ఎస్ నాయకులు,మాజీ ఎంపిటిసి కన్నెబోయిన రమేష్ సోదరుడు రాజకుమార్ గంగల వివాహ వేడుకలో పాల్గొన్నారు. ఆత్మకూర్ మండలం అగ్రంపాడ్ గ్రామానికి చెందిన ఆవుల శ్రీలత రాజమౌళి దంపతుల కుమార్తె పావని శరత్ ల వివాహ వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంఘాల దీక్షకు దాస్యం వినయ్ భాస్కర్ మద్దతు



హనుమకొండ, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): హనుమకొండ పట్టణం ప్రొఫెసర్ జయశంకర్ సర్ స్మృతివనం వద్ద, కాకతీయ యూనివర్సిటీ ఎస్డీఎల్సీ వద్ద బీసీ సంఘాల జేఏసీ, బీసీ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీల ధర్నా పోరాట దీక్షలకు ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మద్దతు ఇచ్చారు. బీసీ సంఘాల జేఏసీ అధ్యక్షులు వడ్డకొండ వేణుగోపాల్ గౌడ్, విద్యార్థి జేఏసీ నాయకులు నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షా శిబిరాలను దాస్యం వినయ్ భాస్కర్ గురువారం సందర్శించారు. సంఘీభావం ప్రకటించారు. బీసీల న్యాయపరమైన హక్కుల కోసం తెలంగాణ స్వరాష్ట్ర తరహా ఉద్యమం చేద్దామని, పార్టీలు, జెండాలు, అజెండాలను పక్కన పెట్టి బీసీ సమాజం కోసం పోరాడుదామని పిలుపునిచ్చారు. న్యాయబద్ధంగా బీసీల హక్కుల సాధన కోసం కొట్లాడుదామని తెలిపారు.

# గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా వ్యాసరచన పోటీలు

**జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారిణి టి.శ్రీలత**



మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): ఈ నెల 14వ తేదీ నుండి 20 వ తేదీ వరకు 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని స్థానిక జిల్లా గ్రంథాలయ సంస్థ ఇంచార్జి అధికారిని టి.శ్రీలత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా గురువారం ఆమె మాట్లాడుతూ ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యం గ్రంథాలయాల ఆవశ్య కతను ప్రజలకు తెలియజెప్పడం అన్నారు. అలాగే గ్రంథాలయాల అభివృద్ధికి ప్రజల సహకారం కోరడం, సంపూర్ణ అక్షరాస్యత ఆవశ్యకతను ప్రజలకు తెలియ జేయడమని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రంథాలయాలలో సభ్యత్వం పెంచే ఉద్దేశ్యాలను సాధించే దిశగా ఈ వారోత్సవాలను శాఖా గ్రంథాలయంలో జరుగుతాయన్నారు. ఇందులో భాగంగా 14వ తేదీ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ వేడుకలు పిల్లల దినోత్సవం, ఉత్తమ గ్రంథ పాలకులకు మరియు పాటకులకు సన్మాన కార్యక్రమము, 15 వ తేదీ పుస్తక ప్రదర్శనలు,16వ తేదీ గ్రంథాలయ ఒరియంటేషన్ సెషన్, కమ్యునిటీ రీడింగ్ డ్రైవ్ 17వ తేదీ కవి సమ్మేళనాలు, సెమినార్లు, 18వ తేదీ పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, 19 వ రంగోలి పోటీలు, 20 వ తేది జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు జరుగుతాయని వివరించారు. ఈ సందర్భముగా పై పోటీలలో కళాశాల,పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనవచ్చునని తమ కళాశాల, పాఠశాల నుండి పై పోటీలకు అనగా ఒక్కొక్క పోటీకి ఆరుగురికి తక్కువ కాకుండా విద్యార్థులను ఎంపిక చేసి తమ కళాశాల, పాఠశాలకు సంబంధించిన వారిని ధృవీకరణ పత్రం ఇచ్చి పంపవలెనన్నారు. వ్యాసరచన, వకృత్వ పోటీలు తెలుగు మరియు ఇంగ్లీషు భాషలలో నిర్వహించబడునన్నారు. పైపోటీలలో పాల్గొనేవిద్యార్థినీ, విద్యార్థులు పోటీలు జరుగు తేదీలలో పోటీ సమయమునకు అర గంట ముందుగా తమ పేర్లను తప్పకుండా కార్యాలయములో రిజిష్టర్ చేయుంచుకొనవలెనన్నారు. పై పోటీలలో పాల్గొని విజేతలైన వారికి సంబంధించిన ప్రశంసా పత్రము మరియు బహుమతులు తేది.20-11-2025 ముగింపు సందర్భముగా ముఖ్య అతిధిచే అందజేయబడునని అన్నారు. ఇతర వివరాలకు మొబైల్ నెం. 9494921357, 9848661374, లలో సంప్రదించగలరని అన్నారు.

# తెలంగాణ రోడ్ల అభివృద్ధికి రూ.11,399 కోట్లు

### హ్యామ్ మోడ్‌లో 419 రోడ్ల పనులకు ఆమోదం
### ఆర్ అండ్ బీ శాఖ ఫేజ్-1 పనులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్
### రాష్ట్రంలో రోడ్ల నిర్మాణం వేగవంతం



తెలంగాణ బ్యూరో, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధిని వేగవంతం చేసేందుకు హైబ్రిడ్ అన్యుటీ మోడ్ (హ్యామ్) ద్వారా చేపట్టే రోడ్డుల నిర్మాణం, విస్తరణకు సంబంధించి ప్రభుత్వం సవరిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్ అండ్ బీ శాఖ ఫేజ్-1 పరిధిలో మొత్తం 419 రోడ్ల పనులను 32 ప్యాకేజీల్లో రూ.11,399.33 కోట్ల వ్యయంతో ఆమోదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇంతకుముందు ప్రకటించిన హ్యామ్ ప్రతిపాదనల్లో మార్పులు చేస్తూ నూతన ప్రతిపదానలను ఆమోదించారు. ఇందులో కొత్తగా 30 రోడ్ల పనులకు ఆమోదం తెలిపారు. వీటి అంచనా వ్యయం సుమారు రూ.850.73 కోట్లుగా పేర్కొన్నారు. ఇప్పటికే మంజూరైన 7 పనులను విస్తరిస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే ఆమోదించిన కొన్ని రోడ్లకు కేవలం వైడెనింగ్ కూడా చేయాలనే నూతన ప్రతిపాదనను ప్రభుత్వం ఆమోదించింది. వీటి వ్యయం రూ.299.20 కోట్లు కానుంది. కాగా గతంలో ప్రతిపాదించిన 11 రోడ్ల పనులు రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. వీటితో పాటు ముందు ఆమోదించిన 11 పనులను వివిధ కారణాల వల్ల ప్రభుత్వం రద్దు చేసింది. వీటి మొత్తం పొడవు 101.38 కిమీ, అంచనా వ్యయం రూ.132.34 కోట్లు. కాగా సవరించిన ప్రణాళిక ప్రకారం మొత్తం రోడ్ల సంఖ్య 419గా మారగా మొత్తం పొడవు 5824.27 కి.మీ. అంచనా వేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలను కవర్ చేస్తూ రోడ్ల కనెక్టివిటీ, రోడ్ల నాణ్యత మెరుగుపరచడంపైనే ప్రధాన దృష్టి పెట్టనున్నామని ప్రభుత్వం తెలిపింది.

## బీఆర్ఎస్వీ విద్యార్థి నాయకుడు రాకేష్ యాదవ్‌కు పరామర్శ



హనుమకొండ, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్వీ విద్యార్థి నాయకుడు గంద్రకోట రాకేష్ యాదవ్‌ను గురువారం రోజున న్యూశాయంపేటలోని వారి స్వగృహంలో శాసనమండలి ప్రతిపక్షనేత, మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి గారు, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్, గులాబీ శ్రేణులు పరామర్శించారు. ఈ సందర్భంగా రాకేష్‌కు, వారి కుటుంబసభ్యులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ప్రశ్నించే పౌరసమాజం, యువతపై అక్రమ కేసులు నమోదు చేయడం, పోలీసులతో కొట్టించడం ఏంటని విమర్శించారు. సీపీని కలిసిన వినతిపత్రం అనంతరం భారత రాష్ట్ర సమితి పార్టీ విద్యార్థి విభాగం ప్రతినిధులపై గత రెండు సంవత్సరాల కాలంలో అయిన కేసుల వివరాలను తెలుపుతూ... వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్ ని కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారిపై మోపిన అక్రమ కేసులపై విచారణ జరపాలని కోరారు. వినతిపత్రం అందజేశారు.

## నాణ్యమైన విత్తనం రైతులే తయారు చేసుకోవాలి



కన్నాయిగూడెం, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కేంద్రంలో నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమంలో భాగంగా వరి విత్తన క్షేత్రాలలో క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి ఎం మహేష్ ఆధ్వర్యంలో రైతు వనపర్తి రామయ్య, కోరం సంపత్, మంచాల నరసింహారావు మరియు మిగతా రైతులు వ్యవసాయ క్షేత్రంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం వరంగల్ శాస్త్రవేత్తల బృందం రైతులకు వరి రకం %ఔ+ూ%- 962 ( వరంగల్ వరి-2) గుణగణాల గురించి వివరించారు. ఈ సందర్బంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ అధిక దిగుబనిచ్చే వరి రకమును రైతుల నుండి తోటి రైతులకు నాణ్యమైన విత్తనాలుగా అందించాలని కోరారు. తోటి రైతులు కూడా ఈ రకం చాలా అనుకూలంగా ఉందని, అధిక వర్షాలకు ముంత తుఫానుకు కూడా పడిపోకుండా పంట నిలబడే ఉంది మరియు చీడ పీడలు తట్టుకుని మంచి మరియుదిగుబడి ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు ఈ రకం యొక్క గుణగణాలు చూసి హర్షం వ్యక్తం చేశారు. శాస్త్రవేత్తలు డా.ఎం.మధు, డా.పి.గోనియా నాయక్ మరియు డా.జి. శేషు, శ్రీమతి కళ్యాణి, ఏ.ఈ.ఓ. అభ్యుదయ రైతులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కొండా సురేఖ Vs నాగార్జున వివాదానికి ఎండ్‌కార్డ్



హైదరాబాద్, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): మంత్రి కొండా సురేఖ వర్సెస్ అక్కినేని నాగార్జున కటుంబం వివాదానికి ఎండ్ కార్డు పడింది. మంత్రి కొండ సురేఖపై దాఖలు చేసిన క్రిమినల్ కేసును కేసును నాగార్జున విత్ డ్రా చేసుకున్నారు. గతంలో నాగచైతన్య, సమంత విడాకుల విషయంలో తాను చేసిన వ్యాఖ్యల పట్ల మంత్రి కొండా సురేఖ ఇటీవల క్షమాపణలు కోరారు. ఈ నేపథ్యంలో గురువారం నాంపల్లికోర్టులో ఈ పిటిషన్ పై విచారణ సందర్భంగా వర్చువల్ గా హాజరైన నాగార్జున తన పిటిషన్ ను వెనక్కి తీసుకుంటున్నట్లు కోర్టుకు తెలిపారు. నాగార్జున నిర్ణయాన్ని కోర్టు ఆమోదించడంతో మంత్రి కొండా సురేఖ, హీరో నాగార్జునకు మధ్య వివాదం ముగిసినట్టైంది. మంగళవారం అర్ధరాత్రి మంత్రి కొండా సురేఖ తన ఎక్స్ ఖాతా వేదికగా నాగార్జునకు క్షమాపణలు చెప్పారు. ఆ వ్యాఖ్యలు ఉద్దేశపూర్వకంగా చేయలేదని, తనకు నాగార్జునను గానీ ఆయన కుటుంబాన్ని గానీ కించపరిచే ఉద్దేశం లేదని ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. తాను గతంలో చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నట్లు వెల్లడించారు.

## హైదరాబాద్ చెత్త నిర్వహణలో నిర్లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

ఇచ్చింది. వ్యర్థాల యాజమాన్యంలో పర్యావరణ నిబంధనలు పాటించకపోవడంతో నగర బల్దియాపై లక్ష రూపాయల ఫైన్ విధించింది. ప్రజలకు చెత్త వేయడంపై జరిమానాలు విధించే అదే బల్దియాపై ఇప్పుడు ఎన్జీటీ శిక్షా దండనకు గురవ్వడం చర్చనీయాంశంగా మారింది. ఈ వివాదానికి జవహర్‌నగర్ డంపింగ్ యార్డు కేంద్ర బిందువు అయింది. హైదరాబాద్ నగరంలో ప్రతి రోజూ ఉత్పత్తయ్యే వేల టన్నుల చెత్తను శాస్త్రీయంగా వేరు చేయకుండానే, నేరుగా అక్కడికి తరలిస్తున్నారని స్థానికులు ఆరోపించారు. చెత్త కారణంగా గాలి, నీరు, నేల కలుషితమవుతున్నాయని, ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని వారు ఎన్జీటీకి కంప్లైంట్ చేశారు. ఈ నేపథ్యంలో ఎన్జీటీ తాజాగా విచారణ జరిపి




జీహెచ్ఎంసీపై జరిమానా విధించడమే కాకుండా, జవహర్‌నగర్ యార్డుకు చెత్త తరలింపును తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశించింది. అయితే నగరంలో చెత్త సేకరణ పూర్తిగా ఆగిపోతే ప్రజా ఆరోగ్యానికి ప్రమాదం ఏర్పడుతుందని జీహెచ్ఎంసీ విన్నవించుకుంది. దాంతో ట్రిబ్యునల్ కఠినమైన షరతులతో తాత్కాలిక ఉపశమనం ఇచ్చింది. ఇకపై చెత్తను యార్డులో యథేచ్ఛగా వేయకూడదని ఇప్పటికే పేరుకుపోయిన చెత్తపై క్యాపింగ్ ప్రక్రియ (చెత్తను కప్పి, శాస్త్రీయంగా మూసివేయడం) తక్షణమే చేపట్టాలని ఆదేశించింది. అలాగే వ్యర్థాలను వేర్వేరు విభాగాలుగా సేకరించి, 'వేస్ట్ టు ఎనర్జీ' ప్రాజెక్టులు వేగవంతం చేయాలని కూడా సూచించింది. ఈ తీర్పుతో బల్దియా అధికారులు తాత్కాలిక ఊరట పొందినా, సమస్య మాత్రం ఇంకా పూర్తి స్థాయిలో పరిష్కారమవలేదు. ప్రతిరోజూ ఉత్పత్తి అయ్యే వేల టన్నుల వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహించడం నగర పాలక సంస్థకు సవాలుగా మారింది. భవిష్యత్తులో ఈ వ్యవస్థను మరింత పటిష్టంగా మార్చకపోతే, పర్యావరణ సమస్యలు తీవ్రమవుతాయనే హెచ్చరికగా ఎన్జీటీ తీర్పు నిలిచింది.

## నేడే జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఓట్ల లెక్కింపు

### కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో కౌంటింగ్
### ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం.. 10 రౌండ్లలో పూర్తి
### ముందుగా బ్యాలెట్, తర్వాత ఈవీఎంల లెక్కింపు




హైదరాబాద్, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఓట్ల లెక్కింపు నేడు యూసఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో ఉదయం 8 గంటలకు ప్రారంభం అవుతుందని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ తెలిపారు. తొలుత బ్యాలెట్ ఓట్లు లెక్కించి ఆ తర్వాత ఈవీఎంలలోని ఓట్లను లెక్కిస్తామని తెలిపారు. గురువారం మీడియాతో మాట్లాడిన ఆయన 10 రౌండ్లలో కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేస్తామని సాధారణంగా ఓట్ల లెక్కింపుకు 14 టేబుల్స్ ఏర్పాటు చేయాల్సి ఉంటే ఇక్కడ స్పెషల్ పర్మిషన్‌తో ఈసారి 42 టేబుల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో 1,94,631 (48.49శాతం) ఓట్లు పోలయ్యాయని 407 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియలో 186 మంది సిబ్బంది పని చేస్తారని అందులో కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్‌తో పాటు ప్రతి టేబుల్ వద్ద మైక్రో అబ్జర్వర్ కూడా ఉంటారని తెలిపారు. కౌంటింగ్‌ను ఎప్పటికప్పుడు ఆర్వో పరిశీలిస్తారని వెల్లడిచారు. కౌంటింగ్ కేంద్రానికి అభ్యర్థులు, ఏజెంట్లకు తప్ప మిగతా వారికి అనుమతి లేదని తెలిపారు. ఫలితాలను ఈసీ వెబ్ సైట్ https://results.eci.gov.inలో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తామని, మీడియా కోసం ఫలితాలను కౌంటింగ్ కేంద్రం వద్ద ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల కౌంటింగ్‌కు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని, కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు స్పెషల్ అధికారిని నియమించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా జాయింట్ సీపీ ఇక్బాల్ మాట్లాడుతూ నేటి కౌంటింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు అన్ని విభాగాల పోలీసు బృందాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. కౌంటింగ్ కేంద్రం వద్ద కూడా 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఓల్డ్ సిటీ ముస్లింలు కోటీశ్వరులయ్యారు

తెలంగాణ బ్యూరో, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌లోని ఓల్డ్ సిటీ ముస్లింలు తన వల్ల కోటీశ్వరులయ్యారని సీఎం చంద్రబాబు అన్నారు. గురువారం ఆయన విశాఖలో ఓ సమావేశంలో మాట్లాడుతూ తాను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సీఎంగా ఉన్న నాడు హైదరాబాద్ అభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యం ఇచ్చానని అన్నారు. సమస్యాత్మక ప్రాంతమైన ఓల్డ్ సిటీ పక్కనే దూరదృష్టితో ఆనాడే ఎయిర్‌పోర్టును ఏర్పాటు చేశామని తెలిపారు. సిటీ చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు వేస్తే ఓల్డ్ సిటీ పరిధిలోని



ముస్లింలు అంతా కోటీశ్వరులు, లక్షాధికారులు అయ్యారని గుర్తు చేశారు. హైదరాబాద్ పర్యటనకు విదేశీ ప్రముఖులు ఎవరు వచ్చినా ఓల్డ్ సిటీకి వెళ్లి షాపింగ్ చేసే విధంగా పెరల్స్ (ముత్యాలను) ప్రమోట్ చేసింది తానేనని అన్నారు. హైదరాబాద్ బిర్యానీని కూడా ప్రపంచ వ్యాప్తంగా ప్రమోట్ చేసిన చరిత్ర తమదని పేర్కొన్నారు. నగరంలో నిరుపయోగంగా పడి ఉన్న ఫలక్‌నుమా ప్యాలెస్‌ను నిజాం సంస్కృతిని కాపాడేలా అందులో బ్రహ్మాండమైన హెూటల్‌ను పెట్టి దానిని కూడా పరిరక్షించామని సీఎం చంద్రబాబు అన్నారు.



# కడగకుంటేనే వెరీగుడ్డు

గుడ్లపై కోడిపెంట కనిపించడం మామూలు విషయమే! పౌల్ట్రీ ఫారం నుంచి కొనుగోలు చేసే కోడిగుడ్లు అపరిశుభ్రంగానే ఉంటాయి. దాంతో, చాలామంది కోడిగుడ్లను కడుగుతుంటారు. అయితే, ఇలా చేయడం ఏమాత్రం మంచిదికాదని నిపుణులు చెబుతున్నారు. కోడిగుడ్లను కడగకుండా ఉండటమే మంచిదని సలహా ఇస్తున్నారు. కోడి గుడ్డు పెట్టినప్పుడు దానిపైన సహజంగానే 'బ్లూమ్' అని పిలిచే ఒక రక్షిత పొర ఏర్పడుతుంది. గుడ్డు లోపలికి బ్యాక్టీరియా వెళ్లకుండా ఈ పొర రక్షణగా నిలుస్తుంది. అయితే, కోడిగుడ్లను నీటితో శుభ్రంగా కడిగినప్పుడు మురికితోపాటు సూక్ష్మమైన 'బ్లూమ్' కూడా తొలగిపోతుంది.

దాంతో, గుడ్లలోకి బ్యాక్టీరియా ప్రవేశించే అవకాశం ఉంటుంది. ఫలితంగా అవి త్వరగా పాడవ్వడంతోపాటు అనారోగ్యానికీ కారణం అవుతాయి. కాబట్టి, కోడిగుడ్లను నిల్వ చేయడానికి ముందు ఎట్టిపరిస్థితుల్లోనూ కడగకూడదని నిపుణులు సూచన చేస్తున్నారు. ఒకవేళ మురికిగా కనిపిస్తే.. శుభ్రమైన తడి వస్త్రంతో తుడిచేస్తే సరిపోతుందని చెబుతున్నారు. అయితే, వంట చేయడానికి ముందు కడిగితే ఫర్వాలేదట. కడిగిన తర్వాత వెంటనే వాడాలనీ, ఎక్కువసేపు నిల్వ చేయవద్దని అంటున్నారు.

# అల్లంను ఇలా తీసుకోండి..

## అధిక బరువు సులభంగా తగ్గుతారు..!

అల్లాన్ని మనం నిత్యం వంటల్లో వేస్తుంటాం. దీని వల్ల వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. ఆయుర్వేద ప్రకారం అల్లంలో అద్భుతమైన ఔషధ విలువలు ఉంటాయి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. అల్లం రసం తాగినా లేదా అల్లాన్ని తింటున్నా కూడా ఎంతగానో ఉపయోగం ఉంటుంది. అనేక వ్యాధులను తగ్గించేందుకు మనకు అల్లం ఎంతగానో పనిచేస్తుంది. అల్లాన్ని తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దగ్గు, జలుబు వంటి సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. శ్వాసకోశ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. కీళ్ల నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలు తగ్గుతాయి. అయితే అధిక బరువును తగ్గించడంలోనూ అల్లం ఎంతగానో పనిచేస్తుంది. దీన్ని పలు విధాలుగా తీసుకోవడం వల్ల బరువును సులభంగా తగ్గించుకోవచ్చు.



**అల్లం, నిమ్మరసం..**

అల్లంలో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాల వల్ల శరీరంలోని నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. అల్లంను వాడితే అధిక బరువును చాలా సులభంగా తగ్గించుకోవచ్చు. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఆకలి పెరుగుతుంది. ఆకలి లేని వారు అల్లం రసంను తాగుతుంటే ఫలితం ఉంటుంది. అల్లంను తీసుకోవడం వల్ల షుగర్ లెవల్స్ సైతం తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. అల్లం వల్ల పొట్ట దగ్గర ఉండే కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఒత్తిడి, ఆందోళనను తగ్గించి మానసిక ప్రశాంతతను సైతం ఇది అందిస్తుంది. ఒక పాత్రలో కొన్ని నీటిని తీసుకుని అందులో కొద్దిగా అల్లాన్ని తురిమి వేయాలి. అనంతరం ఆ నీళ్లను బాగా మరిగించాలి. తరువాత వాటిని వడకట్టి అందులో కొద్దిగా నిమ్మరసం కలిపి తాగేయాలి. ఇలా రోజూ పరగడుపున తాగాల్సి ఉంటుంది. దీని వల్ల శరీరంలోని కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు.

**అల్లం రసం, తేనె..**

ఒక పాత్రలో నీటిని తీసుకుని అందులో కొద్దిగా అల్లం వేసి బాగా మరిగించాలి. అనంతరం ఆ నీళ్లను వడకట్టి అందులో కొద్దిగా యాపిల్ సైడర్ వెనిగర్‌ను వేసి కలపాలి. తరువాత ఆ నీళ్లను తాగాలి. వీటిని కూడా ఉదయం పరగడుపునే తాగాల్సి ఉంటుంది. ఇలా ఈ నీళ్లను తాగుతుంటే శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువును తగ్గించడంలో ఈ మిశ్రమం కూడా బాగానే పనిచేస్తుంది. అలాగే ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కొద్దిగా అల్లం రసం, తేనె కలిపి ఉదయం పరగడుపునే తాగాలి. రోజూ ఇలా చేస్తుండాలి. దీని వల్ల కూడా బరువును తేలిగ్గా తగ్గించుకోవచ్చు. ఈ మిశ్రమం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణ సమస్యలు సైతం తగ్గిపోతాయి.

**సలాడ్స్‌తో..**

మీరు రోజూ తినే పండ్లను ముక్కలుగా కట్ చేసి సలాడ్‌లా చేసుకుని అందులో చిన్నపాటి అల్లం ముక్కలను కలిపి తినవచ్చు. ఇలా తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది.


మీరు తినే ఆహారంలోనూ ఇలా అల్లం ముక్కలను కలిపి తినవచ్చు. ఈ విధంగా అల్లంను తీసుకుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. కేవలం బరువు



# చెర్రీ పండ్లను రోజూ తినడం మరిచిపోకండి..

## ఎన్నో అద్భుతమైన లాభాలను పొందవచ్చు..

చెర్రీ పండ్లు అంటే అందరికీ ఇష్టమే. వీటిని అందరూ ఎంతో ఇష్టంగా తింటుంటారు. కేకుల తయారీల్లో అలంకరణ కోసం ఎక్కువగా వాడుతారు. పలు స్వీట్లు, పానీయాల తయారీకి కూడా ఈ పండ్లను ఉపయోగిస్తారు. ఇవి చూసేందుకు ఎరుపు రంగులో ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తాయి. కనుకనే చాలా మంది వీటిని ఇష్టపడుతుంటారు. ఈ పండ్లు కాస్త తియ్యగా, కాస్త పుల్లగా ఉంటాయి. చెర్రీ పండ్లలో అనేక విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఇవి మనకు అనేక ఆరోగ్యకరమైన ప్రయోజనాలను అందిస్తాయి. చెర్రీ పండ్లను తినడం ద్వారా మనం అనేక పోషకాలను సైతం పొందవచ్చు. దీని వల్ల పోషకాహార లోపం సమస్య నుంచి బయట పడవచ్చు. పలు వ్యాధులను నయం చేసుకునేందుకు కూడా ఈ పండ్లు ఎంతో దోహదం చేస్తాయి. చెర్రీ పండ్లను రోజూ ఒక కప్పు మోతాదులో తింటే అనేక లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.



**చిన్నారుల ఆరోగ్యానికి..**

చెర్రీ పండ్లలో అనేక పోషకాలు ఉంటాయి. ఫైబర్, ప్రోటీన్లు, విటమిన్ సి, పొటాషియం, కాపర్, మాంగనీస్ ఉంటాయి. ఇవి మన శరీరానికి పోషణను అందిస్తాయి. దీని వల్ల పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు. ఈ పండ్లను తినడం వల్ల శరీరానికి తక్షణమే శక్తి లభిస్తుంది. దీంతో నీరసం, అలసట తగ్గుతాయి. ఉత్సాహంగా మారుతారు. చురుగ్గా పనిచేస్తారు. బద్దకం పోతుంది. శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. శారీరక శ్రమ లేదా వ్యాయామం చేసేవారికి ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. చిన్నారులకు ఈ పండ్లను రోజూ తినిపించడం వల్ల వారు యాక్టివ్‌గా ఉంటారు. మెదడు వికసిస్తుంది. చదువుల్లో, క్రీడల్లో రాణిస్తారు. ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు సైతం అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటే శరీరంలోని వాపులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. కీళ్ల నొప్పులు, వాపులు తగ్గిపోతాయి.

**కండరాల నొప్పులకు..**

చెర్రీ పండ్లలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధిక మొత్తంలో ఉంటాయి కనుక ఈ పండ్లను తింటే శరీర రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీంతో సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి సులభంగా బయట పడవచ్చు. చెర్రీ పండ్లలో మెగ్నిషియం అధికంగా ఉంటుంది. ఇది కండరాలను ప్రశాంతంగా మారుస్తుంది. దీంతో కండరాల నొప్పులు తగ్గుతాయి. ముఖ్యంగా రాత్రి పూట నిద్రలో కాలి పిక్కలు పట్టుకుపోయే సమస్య ఉన్నవారు ఈ పండ్లను తింటుంటే ఉపయోగం ఉంటుంది. అలాగే శారీరక శ్రమ, వ్యాయామం చేసేవారికి కండరాల హాయినిస్తాయి. చక్కని దేహ దారుఢ్యం సొంతమవుతుంది. ఈ పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీని వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి.

**ఆర్థరైటిస్, గౌట్ ఉంటే..**

చెర్రీ పండ్లను తింటుంటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే శరీరంలో అధికంగా ఉండే సోడియం బయటకు వెళ్లిపోతుంది. దీని వల్ల కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. కిడ్నీలపై పడే భారం తగ్గుతుంది. ఆర్థరైటిస్, గౌట్ వంటి సమస్యలు ఉన్నవారు రోజూ చెర్రీ పండ్లను తింటుంటే మేలు జరుగుతుంది. దీని వల్ల కీళ్లలో గుజ్జు పెరగడమే కాదు, యూరిక్ యాసిడ్ స్థాయిలు తగ్గుతాయి. దీంతో నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. చెర్రీ పండ్లను తింటుంటే మన శరీరంలో మెలటోనిన్ ఉత్పత్తి అవుతుంది. ఇది నిద్రను ప్రేరేపించే హార్మోన్. దీని వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి తగ్గుతుంది. ఇలా చెర్రీ పండ్లను రోజూ ఒక కప్పు మోతాదులో తింటుండడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# బొడ్డులో పేరుకుపోయే ఈ పదార్థం ఏమిటి..?

## ఎలా ఏర్పడుతుంది..? ఎలా క్లీన్ చేయాలి..?



గర్భస్థ శిశువులకు ఆహారం, ద్రవాలు అన్నీ బొడ్డు తాడు ద్వారా అందుతాయన్న విషయం తెలిసిందే. శిశువు జన్మించాక బొడ్డు తాడును కట్ చేస్తారు. దీంతో శిశువు పెరిగే కొద్దీ బొడ్డు ఆకారంలో మార్పు వస్తుంది. కొందరికి బొడ్డు పైకి వచ్చి ఉంటుంది. కొందరికి లోపలికి ఉంటుంది. అయితే బొడ్డు లోపలికి ఉన్నవారిలో అందులో ఎప్పుడూ మెత్తని పదార్థం పేరుకుపోతుంది. అది చాలా మెత్తగా, మృదువుగా పోగుల మాదిరిగా ఉంటుంది. అయితే ఆ పదార్థం ఏమిటి, అది ఎలా ఎందుకు పేరుకుపోతుంది.. అని చాలా మందికి సందేహం వస్తుంటుంది. అయితే బొడ్డులో పేరుకుపోయే ఆ పదార్థాన్ని లింట్ అంటారు. దీన్నే అంబైలికల్ లింట్ లేదా నావెల్ ఫ్లఫ్ అని కూడా పిలుస్తారు. బొడ్డు లోపలికి ఉండే వారిలో ఇది ఎక్కువగా ఏర్పడుతుంది. బొడ్డును తరచూ శుభ్రం చేసుకునే వారిలో ఇది ఏర్పడదు.

**లింట్ అంటే..?**

బొడ్డులో ఏర్పడే లింట్‌లో సాధారణంగా మృత చర్మ కణాలు, దుమ్ము, ధూళి కణాలు, మనం ధరించే లేదా కప్పుకునే వస్త్రాలకు చెందిన మెత్తని ఫైబర్, వెంట్రుకలు లేదా వెంట్రుకల కణాలు ఉంటాయి. ఇవన్నీ కలిసి మెత్తని పదార్థంగా ఏర్పడుతాయి. దీన్నే లింట్ అంటారు. అయితే లింట్ అనేది సహజసిద్ధంగా ఏర్పడుతుంది. ఇది హానికరం కాదు. కానీ దీన్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాల్సి ఉంటుంది. లేదంటే ఇన్‌ఫెక్షన్లు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఇక లింట్‌ను శుభ్రం చేసే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. చాలా సున్నితంగా ఈ లింట్‌ను తొలగించాలి. లేదంటే గాయాలు అయ్యే ప్రమాదం ఉంటుంది. అవి సెప్టిక్‌కు దారి తీసే అవకాశాలు కూడా ఉంటాయి. కనుక చాలా జాగ్రత్తగా లింట్‌ను శుభ్రం చేసుకోవాలి.

**కాటన్ బడ్ సహాయంతో..**

లింట్‌ను శుభ్రం చేయడానికి గాను కాటన్ బడ్‌ను ఉపయోగించాలి. అయితే ఈ పని స్నానం చేశాక చేయాల్సి ఉంటుంది. ఎందుకంటే స్నానం చేసిన తరువాత చర్మం తేమగా, మృదువుగా మారుతుంది. అప్పుడు క్లీన్ చేస్తే లింట్ సులభంగా బయటకు వస్తుంది. ఇక స్నానం చేసిన తరువాత ఒక కాటన్ బడ్‌ను తీసుకుని దాన్ని సున్నితంగా బొడ్డులో పెట్టి కుడి నుంచి ఎడమ వైపుకు లేదా ఎడమ నుంచి కుడి వైపుకు సున్నితంగా తిప్పాలి. దీంతో బడ్‌కు లింట్ దానంతట అదే ఆటోమేటిగ్గా అతుక్కుంటుంది. తరువాత బడ్‌ను బయటకు తీయాలి. ఇలా లింట్ క్లీన్ అయ్యే వరకు చేయాల్సి ఉంటుంది. అయితే కాటన్ బడ్ తేమగా లేకుండా చూసుకోవాలి. పొడిగా ఉన్నది వాడాలి. లేదంటే బొడ్డులో బ్యాక్టీరియా లేదా ఫంగస్ పెరిగి ఇన్‌ఫెక్షన్లు వచ్చే అవకాశాలు ఉంటాయి.

**నూనెలు వాడి..**

బొడ్డులో ఉండే లింట్‌ను క్లీన్ చేసేందుకు గాను కొబ్బరినూనె, ఆలివ్ నూనె, బేబీ ఆయిల్ వంటి నూనెలను కూడా ఉపయోగించవచ్చు. ఏదైనా ఒక నూనెను తీసుకుని కొన్ని చుక్కలను బొడ్డులో వేయాలి. 5 నుంచి 10 నిమిషాల పాటు వేచి ఉన్న తరువాత శుభ్రమైన వస్త్రం లేదా కాటన్ బడ్ సహాయంతో బొడ్డును తుడవాలి. దీంతో లింట్ సులభంగా బయటకు వస్తుంది. బొడ్డు శుభ్రంగా మారుతుంది. తరువాత సబ్బుతో ఆ ప్రాంతాన్ని కడిగేయాలి. దీని వల్ల ఇన్‌ఫెక్షన్ అవకుండా ఉంటుంది. ఈ విధంగా ఆయా చిట్కాలను పాటిస్తే బొడ్డులో ఉండే లింట్‌ను చాలా సులభంగా క్లీన్ చేయవచ్చు. అయితే పదునైన వస్తువులను ఇందుకు ఉపయోగించకూడదు. అలాగే గోర్లను పూర్తిగా కత్తిరించాకే ఈ పని చేయాలి. గోర్లు బాగా పెంచి బొడ్డును క్లీన్ చేయకూడదు. ఈ విధంగా లింట్‌ను తొలగించుకోవచ్చు.

# నేటినుంచి సౌతాఫ్రికాతో తొలిటెస్ట్


## జట్టులోకి తిరిగి వచ్చిన పంత్

న్యూఢిల్లీ : దాదాపు నాలుగు నెలల విరామం అనంతరం టీమ్ఇండియా వికెట్ కీపర్, బ్యాటర్ రిషబ్ పంత్ తిరిగి అంతర్జాతీయ క్రికెట్‌లోకి పునరాగమనం చేస్తున్నాడు. ఇంగ్లాండ్ సిరీస్‌లో భాగంగా మాంచెస్టర్ వేదికగా జరిగిన నాలుగో టెస్టులో పంత్ కాలికి గాయమైన విషయం తెలిసిందే. ఎముక విరగడంతో అతడు క్రికెట్‌కు దూరమయ్యాడు. ఇటీవలే పంత్ బెంగళూరు వేదికగా సౌతాఫ్రికా ఏ జట్టుతో భారత్ ఏ జట్టు తలపడిన మ్యాచ్ ద్వారా తిరిగి మైదానంలోకి అడుగుపెట్టాడు. అలాగే శుక్రవారం నుంచి దక్షిణాఫ్రికాతో జరగనున్న మొదటి టెస్ట్ మ్యాచ్‌లో ఆడనున్నాడు. ఈ నేపథ్యంలో గాయం తర్వాత తిరిగి మైదానంలోకి రావడం అనుకున్నంత తేలిక కాదని రిషబ్ పంత్ అన్నాడు. ఆ వీడియోను బీసీసీఐ పోస్ట్ చేసింది. 'గాయం తర్వాత పునరాగమనం చేయడం అంత తేలిక కాదు. కానీ దేవుడు చాలా దయగలవాడు. ఆయన చాలాసార్లు నన్ను ఆశీర్వదించాడు. అలాగే ఈసారి కూడా దేవుడు నన్ను కరుణించాడు. తిరిగి రావడం నాకు చాలా ఆనందంగా ఉంది. గాయం నుంచి కోలుకొనే సమయంలో నా తల్లిదండ్రులు, కుటుంబం, అందరూ నాకు మద్దతుగా నిలిచారు' అని పంత్ అన్నాడు. 'నేను నా నియంత్రణలో ఉన్న విషయాల మీదే దృష్టిపెట్టగలను. అదృష్టం అనేది మన చేతుల్లో ఉండదు. కాబట్టి నేను దాని గురించి ఆలోచించకుండా ఉండేందుకు ప్రయత్నిస్తాను. మనకు నచ్చే పనులనే చేస్తూ ఉండాలి. ఏ పని చేసినా ఆస్వాదిస్తూ చేయాలి. దానికోసం 100 శాతం ఎఫర్ట్స్ పెట్టాలి' అని రిషభ్ పంత్ పేర్కొన్నాడు.



## కోల్‌కతా వేదికగా దక్షిణాఫ్రికాతో తొలి టెస్ట్

### సత్తా చాటుతామన్న స్పిన్నర్ కేశవమహరాజ్




**న్యూఢిల్లీ :** ప్రస్తుతం దక్షిణాఫ్రికా జట్టు భారత్‌లో పర్యటిస్తోంది. ఇందులోభాగంగా రెండు టెస్టులు, మూడు వన్డేలు, అయిదు టీ20లు ఆడనుంది. కోల్‌కతా వేదికగా భారత్, దక్షిణాఫ్రికాల మధ్య తొలి టెస్ట్ నవంబర్ 14న, గువాహటి వేదికగా రెండో టెస్ట్ నవంబర్ 22న ప్రారంభం కానున్నాయి. దక్షిణాఫ్రికా గత 15 సంవత్సరాలుగా భారత గడ్డపై టెస్ట్ మ్యాచ్ గెలవలేదు. ఇటీవల ఆ జట్టు పాకిస్థాన్‌లో పర్యటించింది. టెస్ట్ సిరీస్‌ను 1-1తో డ్రా చేసుకుంది. ఈనేపథ్యంలో భారత్‌లో ఎలాగైనా సత్తా చాటాలని సౌతాఫ్రికా ఉవ్విళ్లూరుతోందని, ఆ జట్టు కీలక స్పిన్నర్ కేశవ్ మహరాజ్ అంటున్నాడు. 'భారత్‌లో భారత్‌ను ఓడించాలని మేమంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. మాకు తెలుసు.. ఈ టూర్ చాలా కఠినమైనదని. భారత్‌లో ఆడటం మాకు పెద్ద పరీక్షే. అయినా మమ్మల్ని మేం నిరూపించుకోవడానికి ఇదో అద్భుత అవకాశం. పాకిస్థాన్‌లో ఉన్నట్లుగా ఇక్కడ పూర్తి స్పిన్ ఫ్రెండ్లీ పిచ్ ఉంటుందని నేను అనుకోవడం లేదు. భారత్‌లో మంచి పిచ్‌లుంటాయి. ఆట సాగుతున్నకొద్దీ వాటి స్వభావాలు మారుతుండొచ్చు' అని కేశవ్ మహరాజ్ అన్నాడు. 'వెస్టిండీస్ సిరీస్‌లో కూడా మంచి పిచ్‌ల మీదే మ్యాచ్‌లు జరిగాయి. ఆట నాలుగు నుంచి అయిదు రోజుల వరకు సాగింది. అలాగే టీమ్ఇండియా అద్భుతమైన జట్టు. వారు క్రికెట్‌లో ఎంతో దూరం ప్రయాణించారు. వెస్టిండీస్ సిరీస్‌ను చూసి.. ఇప్పుడు కూడా మంచి పిచ్‌లే ఉంటాయనుకుంటున్నా' అని అతడు ఆశాభావం వ్యక్తంచేశాడు. 'అలాగే మేం పాకిస్థాన్‌తో జరిగిన రెండో టెస్ట్ స్ఫూర్తితో భారత్‌లో అడుగుపెట్టాం. టాస్‌తో సంబంధం లేకుండా మేం విజయం కోసం పోరాడాం. గత డబ్ల్యూటీసీ సైకిల్‌లో ఎలాంటి పోరాటపటిమ కనబరిచామో.. ఇప్పుడు కూడా అదే తోవలో ముందుకుసాగుతున్నాం' అని కేశవ్ మహరాజ్ పేర్కొన్నాడు.

## ఐపీఎల్ వేలంపై ఉత్కంఠకు తెర

### అబుదాబి వేదికగా డిసెంబర్ 16న వేలం

ఇండియన్ ప్రీమియర్ లీగ్ వేలంపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. రిటెన్షన్ గడువుకు ముందే వేలం తేదీ, వేదికలు ఖరారయ్యాయి. ఊహించినట్టుగానే ఈసారి కూడా గల్ఫ్ దేశంలోనే యాక్షన్‌కు ఐపీఎల్ పాలక మండలి ఆమోదం తెలిపింది. గత రెండు సీజన్లకు విదేశాల్లోనే వేలం పాట నిర్వహించారు. ఈసారి కూడా అదే ఆనవాయితీని కొనసాగించింది ఐపీఎల్ కార్యవర్గం. ఫ్రాంచైజీ యజమానులు సైతం ఓకే అనడంతో అబుదాబీలో డిసెంబర్ 16వ తేదిన క్రికెటర్లపై నోట్ల వర్షం కురువనుంది. పదిహేడో సీజన్ వేలం దుబాయ్‌లో, 18వ సీజన్ మెగా వేలం సౌదీ అరేబియాలోని జెడ్డా నగరంలో జరిగాయి. 19వ సీజన్ మినీ వేలం అబుధాబీలో నిర్వహిస్తారనే వార్తలు వినిపించాయి. ఇదే వేదికను ఖరారు చేసిన విషయాన్నిముందుగానే ఫ్రాంచైజీ యజమానులకు నిర్వాహకులు చెప్పారు. అయితే.. ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ లేదా బీసీసీఐ అధికారికంగా ప్రకటన చేయడమే తరువాయి అనుకుంటుండా.. డేట్, వెన్యూ ఫిక్స్ అనే వార్త వచ్చేసింది. నవంబర్ 15 సాయంత్ర వరకూ రిటెన్షన్ జాబితాను ఫ్రాంచైజీలు ప్రకటించాల్సి ఉంది. ఐపీఎల్ వేలం తేదీ రావడంతో రికార్డు ధర పలికేదుఎవరు? ఏ జట్టు ఎవరిని కొటుంది? ఎవరిని వదిలేస్తుంది? అనే చర్చలు జోరందుకోనున్నాయి. ప్రతిభావంతులపై కోట్లు కుమ్మరించేందుకు ఫ్రాంచైజీలు కసరత్తు షురూ చేయనున్నాయి. గత సీజన్‌లో రిషభ్ పంత్ రూ.27 కోట్లతో అత్యధిక




ధర పలుకగా.. శ్రేయాస్ అయ్యర్ రూ.26.75 కోట్లతో రెండో స్థానంలో నిలిచాడు. పంత్‌ను లక్నో సూపర్ జెయింట్స్, అయ్యర్‌ను పంజాబ్ కింగ్స్ కొనగా.. వెంకటేశ్ అయ్యర్‌ను రూ.23.75 కోట్లకు కోల్‌కతా నైట్ రైడర్స్ అట్టిపెట్టుకుంది. ఈసారి వెంకటేశ్‌ను కోల్‌కతా వదులుకోవడం ఖాయమని తెలుస్తోంది. అలానే.. పలువురు స్టార్ ఆటగాళ్లు కూడా వేలంలోకి వచ్చే అవకాశముంది.

## కేకేఆర్ అసిస్టెంట్ కోచ్‌గా షేన్ వాట్సన్

### జట్టుతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడి




**కోల్‌కతా :** ఐపీఎల్ 2026 మినీ వేలానికి ముందు కోల్‌కతా నైట్‌రైడర్స్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు షేన్ వాట్సన్‌ను కేకేఆర్ జట్టులోకి తీసుకుంది. మాజీ ఆల్‌రౌండర్ కేకేఆర్ జట్టుకు అసిస్టెంట్ కోచ్‌గా వ్యవహరిస్తాడని గురువారం వెల్లడించింది. ఆస్ట్రేలియా తరఫున 59 టెస్టులు, 190 వన్డేలు, 58 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచులు ఆడిన వాట్సన్.. ఇంటర్నేషనల్ కెరీర్‌లో 10వేలకుపైగా పరుగులు చేశాడు. మూడు ఫార్మాట్లలో కలిపి 280 కంటే ఎక్కువ వికెట్ల పడగొట్టాడు. వాట్సన్ 2007, 2015లో ప్రపంచకప్ గెలిచి ఆస్ట్రేలియా జట్టులో కీలకపాత్ర పోషించాడు. 2008 నుంచి 2020 వరకు ఐపీఎల్‌లో పలు జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. ఐపీఎల్‌లో 145 మ్యాచ్‌లు ఆడాడు. రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ తరఫున బరిలోకి దిగాడు. క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాక వాట్సన్ ప్రపంచవ్యాప్తంగా టీ20 లీగ్‌లో కోచ్, మెటర్ పాత్రలు పోషించాడు. కేకేఆర్ అసిస్టెంట్ కోచ్‌గా అవతారమెత్తిన వాట్సన్.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేకేఆర్ కోచింగ్ గ్రూప్, ప్లేయర్స్‌తో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపాడు. కోల్‌కతాకు మరో టైటిల్‌ను తీసుకువచ్చేందుకు తాను ఎదురుచూస్తున్నానని చెప్పాడు. కేకేఆర్ సీఈవో వెంకీ మైసూర్ మాట్లాడుతూ వాట్సన్‌ను కేకేఆర్ ఫ్యామిలీలోకి స్వాగతించడానికి సంతోషిస్తున్నామన్నారు. ఆటగాడిగా, కోచ్‌గా అతనికున్న అనుభవం జట్టుకు ఎంతో దోహదపడుతుందని చెప్పాడు. అభిషేక్ నాయర్‌ను కేకేఆర్ ఇటీవల హెడ్‌కోచ్‌గా నియమించింది. ముంబయి మాజీ ఆల్ రౌండర్ అయిన నాయర్‌కు కేకేఆర్‌తో చాలా రోజులుగా అనుబంధం ఉన్నది. అయితే, ఐపీఎల్ 2025లో జట్టు ప్రదర్శన పేలవంగా ఉండగా.. కేకేఆర్ జట్టును బలోపేతం చేయాలని భావిస్తుంది. కేకేఆర్ గత సీజన్‌లో ఆడిన 14 లీగ్ మ్యాచుల్లో కేవలం ఐదింట్లో గెలిచింది. ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించలేకపోయింది.

## చెలరేగిపోతున్న లక్ష్యసేన్

### సింగపూర్ షట్లర్ జియా హెంగ్ జాసన్‌ను చిత్తు

టోక్యో : ఈ సీజన్‌లో చెలరేగిపోతున్న లక్ష్యసేన్ జపాన్‌లో తనఫామ్ చూపిస్తున్నాడు. కుమమొటో మాస్టర్స్ లో క్వార్టర్గ ÷నైల్‌కు దూసుకెళ్లాడు. గురువారం జరిగిన ప్రీ క్వార్టర్స్‌లో అతడు సింగపూర్ షట్లర్ జియా హెంగ్ జాసన్‌ను చిత్తు చేశాడు. మరో భారత ఆటగాడు హెచ్ఎస్ ప్రణయ్ కథ రెండో రౌండ్‌లోనే ముగిసింది. వరుస సెట్లలో విఫలమైన అతడు చేతిలో కంగుతిన్నాడు. క్వార్టర్స్‌లో అడుగుపెట్టడం ద్వారా పురుషుల సింగిల్స్‌లో భారత పతకం ఆశలను లక్ష్యసేన్ సజీవంగా ఉంచాడు. ఏడోసీడ్ అయిన లక్ష్యసేన్ కుమమొటో మాస్టర్స్‌లో తన తడాఖా చూపించాడు. తొలి రౌండ్ నుంచి దుమ్మురేపుతున్న భారత షట్లర్ ప్రీ క్వార్టర్స్‌లో జియా హెంగ్ జాసన్( సింగపూర్)ను మట్టికరిపించాడు. 39 నిమిషాల పాటు సాగిన పోరులో ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు సేన్. తొలి సెట్‌ను 21-13తో అలవోకగా గెలుచుకున్న అతడు.. రెండో సెట్‌ను సైతం 21-11తో సొంతం చేసుకున్నాడు. సెమీస్ బెర్తు కోసం 2021 వరల్డ్ ఛాంపియన్ లేహ్ కీన్ యెవ్‌తో లక్ష్యసేన్ తలపడనున్నాడు.




## టెస్ట్ ఫార్మాట్ అంటేనూ ఇష్టం

### మహిళా క్రికెట్ కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్



**చెన్నై :** తొలిసారిగా.. మహిళల వన్డే ప్రపంచకప్‌ను టీమ్ఇండియా ఇటీవలే సొంతం చేసుకున్నది. విశ్వవిజేతగా నిలిచిన భారత జట్టుకు హర్మన్ ప్రీత్ కౌర్ సారథ్యం వహించింది. ఈ నేపథ్యంలో హర్మన్‌ప్రీత్ కౌర్‌ను చెన్నైలోని ఓ స్కూలు యాజమాన్యం సత్కరించింది. ఈ సందర్భంగా ఆ పాఠశాల విద్యార్థులు ఆమెతో కాసేపు ముచ్చటించారు. ఈ క్రమంలో వారు ఆమెను 'విరాట్ కోహ్లీ .. ఎంఎస్ ధోని .. వీరిలో మీ ఫేవరెట్ ఎవరు?' అని ప్రశ్నించారు. దానికి ఆమె 'ఎంఎస్ ధోని నా ఫేవరెట్ క్రికెటర్' అని బదులిచ్చింది. అలాగే తనకు టీమ్ఇండియా మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ స్ఫూర్తిదాయకమని వెల్లడించింది. 'ఏ ఫార్మాట్ క్రికెట్ అంటే ఇష్టం?' అని విద్యార్థులు మరో ప్రశ్న సంధించారు. 'నాకు టెస్ట్ ఫార్మాట్ అంటే ఇష్టం' అని హర్మన్ సమధానమిచ్చింది. అనంతరం ఆమె మాట్లాడుతూ.. జీవితంలో ఎదగడానికి, బాలికలు కష్టపడాలని సూచించింది. ఉమెన్స్ క్రికెట్ పురోగతిపై ఆమె ఆనందం వ్యక్తంచేశారు. 'ప్రస్తుతం ప్రజలు క్రికెట్ గురించే మాట్లాడుతున్నారు. వారు మహిళల క్రికెట్, పురుషుల క్రికెట్ అంటూ.. లింగభేదం చూపించడం లేదు. ఇది ఎంతో ఆనందదాయకమైన పరిణామం. అలాగే క్రికెట్ చూస్తున్నవారి సంఖ్య కూడా పెరుగుతోంది. స్టేడియాలు కూడా జనాలతో నిండిపోతున్నాయి. ఇది గర్వించదగ్గ విషయం' అని హర్మన్ ప్రీత్‌కౌర్ ఆనందం వ్యక్తంచేశారు. మహిళల వన్డే వరల్డ్‌కప్ ఫైనల్‌లో దక్షిణాఫ్రికాపై టీమ్ఇండియా 52 పరుగులతో గెలిచిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో షెఫాలీవర్మ అటు బ్యాట్‌తోనూ, ఇటు బాల్‌తోనూ రాణించింది. బ్యాటింగ్‌లో 78 బంతుల్లో 87 పరుగులు చేసిన ఆమె, బౌలింగ్‌లో కీలకమైన సమయంలో 2 వికెట్లు తీసి టీమ్ఇండియా విజయంలో కీలకపాత్ర పోషించింది. అనూహ్యంగా షెఫాలీ వర్మను బౌలింగ్‌కు దింపిన హర్మన్ ప్రీత్ కౌర్.. కెప్టెన్సీలో తన అభిమాన క్రికెటర్ ఎంఎస్ ధోని బాటలోనే నడిచి ప్రత్యర్థులను విస్మయానికి గురి చేసింది. ఈ టోర్నీలో హర్మన్ అటు బ్యాటర్‌గానూ, ఇటు కెప్టెన్‌గానూ రాణించింది.

## సౌతాఫ్రికాతో అనధికార వన్డే

### భారత్ ముందు 286 పరుగుల లక్ష్యం

దక్షిణాఫ్రికా ఏ జట్టుతో రాజ్‌కోట్ వేదికగా జరుగుతున్న మొదటి అనధికార వన్డేలో భారత్ ఇన్నింగ్స్ కొనసాగుతోంది. 286 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన భారత్-ఏ 10 ఓవర్లు ముగిసే సరికి ఒక వికెట్ కోల్పోయి.. 64 పరుగులు చేసింది. ఫోర్టన్ బౌలింగ్‌లో షాట్‌కు ప్రయత్నించి అభిషేక్ శర్మ (33; 32 బంతుల్లో పెవిలియన్‌కు చేరాడు. రుతురాజ్ గైక్వాడ్ (31), రియాన్ పరాగ్ (0) ఇన్నింగ్స్ నిర్మిస్తున్నారు. భారత్-ఏ జట్టుతో రాజ్‌కోట్ వేదికగా జరుగుతున్న అనధికార వన్డేలో దక్షిణాఫ్రికా-ఏ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 285 పరుగులు చేసింది. డెలానో (90; 105 బంతుల్లో డియాన్ ఫొరెస్టర్ (77; 83 బంతుల్లో ఫోర్టన్ (59; 56 బంతుల్లో అర్ధశతకాలు సాధించారు. మ్యాచ్ ప్రారంభంలో టాప్ ఆర్డర్‌ను భారత్ బౌలర్లు కుప్పకూల్చారు. కేవలం 11.2 ఓవర్లలోనే 5 వికెట్లు పడగొట్టారు. అప్పటికి దక్షిణాఫ్రికా స్కోరు 53 పరుగులు మాత్రమే. అయితే డయాన్, డెలానో, బ్జోర్న్ అద్భుత ఇన్నింగ్స్ ఆడారు. దీంతో ఆ జట్టు మంచి స్కోరే చేసింది. భారత్ బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా చెరో 2 వికెట్లు పడగొట్టగా.. ప్రసిద్ధ కృష్ణ, నిషాంత్, రియాన్ పరాగ్, నీతశ్ రెడ్డి తలో వికెట్ తీశారు.



# ఆహ్వానితులకు మాత్రమే ప్రవేశం

**దర్శకుడు రాజమౌళి వీడియో ప్రకటన**

ప్రిన్స్ మహేశ్ బాబు, దర్శక ధీరుడు రాజమౌళి కాంబినేషన్ లో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న ఎసెస్ఎంబి సినిమాకు సంబంధించిన ఈవెంట్ ఉంటుందా ఉండదా? అనే చర్చ రెండు రోజులుగా జరుగుతోంది. వరల్డ్ వైడ్ ఆడియెన్స్ ను దృష్టిలో పెట్టుకుని జియో హాట్ స్టార్ తో ఈ ఈవెంట్ ను రాజమౌళి బృందం ఎ÷-లాన్ చేసింది. నవంబర్ 15వ తేదీకి ఈ మూవీపై హైప్ పెంచుతూ ఒక్కో పాత్రను పరిచయం చేస్తూ వస్తోంది. ఇప్పటికే శ్రుతీహాసన్ పాడిన పాటను రివీల్ చేసిన టీమ్, తాజాగా ప్రియాంక చోప్రా లుక్ ను సైతం విడుదల చేసింది. ఇదిలా ఉంటే... ఢిల్లీలో జరిగిన బాంబ్ బ్లాస్ నేపథ్యంలో గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్ ఉండకపోవచ్చుననే ప్రచారం రెండు రోజులుగా జరుగుతోంది. దీనికి రాజమౌళి తెర దించారు. ఖచ్చితంగా ఈ వేడుక ఉంటుందని హామీ ఇచ్చారు. కాకపోతే... ఇది పబ్లిక్ ఫంక్షన్ కాదని, కేవలం ఆహ్వానితులకు మాత్రమే అక్కడ ప్రవేశం ఉంటుందని, రామోజీ ఫిల్మ్ సిటీకి ఎవరు ఏ మార్గం గుండా రావాల్సి ఉంటుందనే విషయంలో రాజమౌళి ఓ వీడియో ద్వారా వివరించారు. పోలీసు శాఖ విధించిన ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకుని తాము కూడా చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు రాజమౌళి తెలిపారు. 18 సంవత్సరాల లోపు పిల్లలకు, పెద్ద వారికి ఈ ఈవెంట్ లో పాల్గొనే అవకాశం లేదని స్పష్టం చేశారు. వారంతా జియో హాట్ స్టార్ లో చూసి ఆనందించవచ్చని చెప్పారు. రామోజీ ఫిల్మ్ సిటీ మెయిన్ గెట్ ను నవంబర్ 15వ తేదీ మూసి వేస్తున్నారని, దానికి ముందు, దాని తర్వాత ఉన్న మార్గాల ద్వారా ఈవెంట్ కు ఆహ్వానితులు రావాల్సి ఉంటుందని, వీలైనంత ముందుగా వస్తే మంచిదని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారు క్రమశిక్షణతో మెలగకపోతే కార్యక్రమం రద్దు అయ్యే ఛాన్స్ కూడా ఉందని రాజమౌళి పరోక్షంగా హెచ్చరించారు. సో... మహేశ్ బాబు అభిమానులు, సినిమాను ప్రేమించే వారు ఏ రీతిన ఈ కార్యక్రమంలో పాల్గొని, ఏ స్థాయిలో దీనిని విజయవంతం చేస్తారో చూడాలి.



## ఫైట్స్ చేస్తున్న మన శంకర వర ప్రసాద్‌గారు

చిరంజీవి టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం మన శంకర వర ప్రసాద్‌గారు 'పండగకు వస్తున్నారు' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ మూవీని అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్నాడు. లేడీ సూపర్ స్టార్ నయనతార ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుంది. తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఆసక్తిక వార్త ఒకటి బయటకు వచ్చింది. ప్రస్తుతం అనిల్ రావిపూడి టీం చిరంజీవిపై వచ్చే ఫైట్ సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తున్నట్టు సమాచారం. ఈ సీక్వెన్స్ ఫిలింనగర్ గోల్ఫ్ కోర్ట్ వల్ల షురూ కాగా.. మరో రెండు రోజుల పాటు షూటింగ్ కొనసాగనుందట. ఈ షెడ్యూల్‌తో చిరంజీవికి సంబంధించిన టాకీ పార్ట్ పూర్తి కానుందని ఇన్‌సైడ్ టాక్. ఇప్పటికే విడుదల చేసిన మీసాల పిల్ల సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఈ చిత్రాన్ని సాహు గారపాటి, సుస్మిత కొణిదెల-విష్ణు ప్రసాద్ హోం బ్యానర్ గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీని 2026 సంక్రాంతి కానుకగా విడుదల చేయనుండగా.. రిలీజ్ డేట్‌పై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

## దేశంలో సగం మంది నన్ను చంపాలని చూశారు

**దకేరళ స్టోరీపై ఆదాశర్మ తాజా కామెంట్స్**

వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ ప్రేక్షకులను అలరిస్తుంటారు నటి అదా శర్మ. ఆమె ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ది కేరళ స్టోరీ 2023లో విడుదలైన ఈ సినిమా సినీ, రాజకీయ రంగాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆ చిత్రం విడుదలైనప్పుడు దేశంలో సగం మంది తనను చంపాలని చూశారని అదా శర్మ తాజాగా వెల్లడించారు. రిస్క్ ఉన్న పాత్రలు చేసినప్పుడే కెరీర్‌కు మరింత విలువ పెరుగుతుంది. '1920' సినిమాతో నేను ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాను. నా తొలి చిత్రమే పెద్ద సాహోసోపేతమని నేను భావిస్తాను. 'ది కేరళ స్టోరీ' విడుదలయ్యే వరకూ నాకు మంచి స్క్రిప్ట్ ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూసేదాన్ని. ఆ చిత్రం తర్వాత నా కెరీర్ మారిపోయింది. దాని తర్వాత 'బస్తర్: ది నక్సల్ స్టోరీ' చేశాను. ఈ రెండు చిత్రాలు విడుదలైనప్పుడు బెదిరింపులు ఎదుర్కొన్నాను. దేశంలో సగం మంది నన్ను చంపాలని కోరుకున్నారు. మిగతా సగం మంది నాపై ప్రశంసలు కురిపించారు. వారంతా నన్ను రక్షించారు' అని అదా తెలిపారు. స్క్రిప్ట్ ఎంపిక గురించి అదా మాట్లాడుతూ సవాలుతో కూడినవి మాత్రమే ఇష్టపడతానన్నారు. 'పాత్రలో భావోద్వేగం లేకపోతే నాకు నచ్చదు. యాక్షన్ సన్నివేశాలు ఉండాలి. నేను చేసే పాత్రలో ఎమోషన్ టచ్ ఉండాలి. అది చూసి నా కుటుంబం ఒకింత ఆందోళన చెందాలి. అవన్నీ లేకపోతే ఇక ఆ పాత్ర చేయడం ఎందుకు అని నాకు అనిపిస్తుందని అదా శర్మ చెప్పారు.




## దర్శకత్వం చేస్తానంటున్న రానా

నటుడు రానా తన చిరకాల కోరికను తీర్చుకోబోతున్నాడు. చిన్న వయసు నుండే రానా దర్శకత్వం మీద దృష్టి పెట్టాడు. కొన్ని డాక్యుమెంటరీలనూ తీశాడు. దాంతో ఎప్పటికైనా రానా మంచి దర్శకుడు అవుతాడని రామానాయుడు భావించారు. కానీ చిత్రంగా 'లీడర్' మూవీతో రానా హీరో అయిపోయాడు. ఆ తర్వాత నిర్మాతగా మారాడు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ తనకు నచ్చిన పనిని చేస్తూ ముందుకు సాగుతున్నాడు. అలానే రానా తమ్ముడు అభిరామ్ 'అహింస' మూవీతో హీరో అయ్యాడు. తాజాగా దుల్కర్ సల్మాన్ తో కలిసి రానా 'కాంత' సినిమాలో నటించాడు. అంతే కాదు దుల్కర్ తో పాటు దీనిని నిర్మించాడు. ఇందులో రానా నటుడిగా కొన్ని సినిమాలను వదులు కున్నాడు కూడా. ఈ నెల 14న 'కాంత' తెలుగు, తమిళ భాషల్లో విడుదల అవుతోంది. ఈ సందర్భంగా రానా దర్శకుడు కావాలనే తన కోరిక గురించి అభిప్రయాలు పంచుకున్నాడు. వచ్చే నెల 14న తాను దర్శకత్వం వహించే సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియచేస్తానని చెప్పాడు. నటుడిగా, నిర్మాతగా, పంపిణీదారుడిగా సినిమా రంగం గురించి పూర్తి అవగాహన ఉన్న రానా మెగాఫోన్ పడితే చిరకాల కోరికను నెరవేర్చుకున్నవాడు అవుతాడు. రానా దర్శకత్వం వహించే సినిమాను ఓన్ బ్యానర్ లో చేస్తాడా? బయటి నిర్మాణ సంస్థలో చేస్తాడా అనేది తెలియాల్సి ఉంది. అలానే తాను డైరెక్ట్ చేసే సినిమాలో రానా నటిస్తాడా? లేకపోతే కేవలం దర్శకత్వానికే పరిమితం అవుతాడా? అన్నది చూడాలి.









## నాని, రామ్‌చరణ్‌లతో దుల్కర్ పోటీ

**ముగ్గురు సినిమాలు వచ్చే ఏడాదికి విడుదల**

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలోని వివిధ భాషల్లో తమకంటూ సెఫరేటు ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న స్టార్ యాక్టర్లలో టాప్‌లో ఉంటారు టాలీవుడ్ యాక్టర్లు రాంచరణ్, నాని, మాలీవుడ్ యాక్టర్ దుల్కర్ సల్మాన్. యాక్టింగ్‌కు సంబంధించి ఈ ముగ్గురిలో ఎవరి స్టైల్ వారిదే.. ఈ స్టార్ హీరోల సినిమాలు ఒకేసారి బరిలోకి దిగితే ఎలా ఉంటుంది. అవును ఇప్పుడు ఆ వార్తే ఒకటి ఫిలింనగర్ సర్కిల్ లో రౌండప్ చేస్తోంది. దుల్కర్ సల్మాన్ నటించిన కాంత 14న ప్రేక్షకుల ముందుకు రానుందని తెలిసిందే. దుల్కర్ సల్మాన్ మరోవైపు పవన్ సాదినేని డైరెక్షన్‌లో ఆకాశంలో ఒక తార సినిమాలో నటిస్తున్నాడు. అయితే ఈ సినిమా రాంచరణ్, నాని ప్రాజెక్టులతో కలిసి 2026లో విడుదల కానుందంటూ వార్త మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తుంది. నాని నటిస్తోన్న చిత్రం ది ప్యారడైజ్. ఈ మూవీ శ్రీరామ నవమి కానుకగా 2026 మార్చి 26న థియేటర్లలోకి రానుంది. రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం పెద్ది. ఈ మూవీ 2026 మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. తాజా టాక్ ప్రకారం దుల్కర్ సల్మాన్ నటిస్తోన్న ఆకాశంలో ఒక తార కూడా ఇదే సీజన్‌లో విడుదలకు రెడీ అవుతుందట. ఒకవేళ ఇదే నిజమైతే రాంచరణ్, నాని నుంచి దుల్కర్ సల్మాన్‌కు గట్టి పోటీ ఉండబోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆకాశంలో ఒక తార చిత్రంలో సాత్విక వీరవల్లి హీరోయిన్‌గా నటిస్తుండగా.. శృతిహాసన్ కీలక పాత్రలో నటిస్తోంది. లైట్ బాక్స్, స్వప్నా సినిమాస్, వైజయంతీ మూవీస్, గీతా ఆర్ట్స్ లాంటి లీడింగ్ బ్యానర్లపై తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463